
Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శుక్రవారం, అక్టోబరు 31, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఫిబ్రవరి 17 నుంచి సీబీఎస్ఈ పరీక్షలు




న్యూఢిల్లీ: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) 10, 12వ తరగతి బోర్డ్ పరీక్షలకు ఫైనల్ డేట్‌షీట్‌ను గురువారం విడుదల చేసింది. ఈ పరీక్షలను వచ్చే ఫిబ్రవరి 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. పదో తరగతి పరీక్షలు మార్చి 10వ తేదీతో, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 9వ తేదీతో ముగుస్తాయని చెప్పారు. రెండు సబ్జెక్టుల మధ్య విద్యార్థులకు అవసరమైన మేర విరామం ఉంటుందని తెలిపారు. 12వ తరగతి విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే అవకాశాలను కూడా దృష్టిలో ఉంచుకుని, ఫైనల్ డేట్‌షీట్‌ను రూపొందించామన్నారు. ప్రవేశ పరీక్షల కంటే ముందుగానే ఈ పరీక్షలు ముగుస్తాయని సీబీఎస్ఈ ఎగ్జామినేషనల్ కంట్రోల్ సన్యమ్ భరద్వాజ్ చెప్పారు.

# మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలి

**సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం.. ముంపు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**ఉద్యోగుల సెలవులు రద్దు చేయండి .. ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోండి**

**16 జిల్లాలపై తుపాను ప్రభావం ఉందని వెల్లడి**

**నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదు.. వాడుకోండి: డిప్యూటీ సీఎం భట్టి**



హైదరాబాద్: మోంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, ఆ జిల్లాల్లోని ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ఎంతటి విపత్తు వచ్చినా ప్రజలను ఆదుకునేందుకు జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఉద్యోగులు, అధికారులు, ఇన్‌చార్జి మంత్రులు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఉండాలని నిర్దేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, ముంపు గ్రామాలు, కాలనీల్లో ఉంటున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన సహాయం అందించాలని చెప్పారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వానల వల్ల ప్రధానంగా వరి, పత్తి పంటకు నష్టం వాటిల్లిందని మంత్రులు, కలెక్టర్లు సీఎం దృష్టికి తెచ్చారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలతోపాటు, హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద నష్టం ఎక్కువగా ఉందని అంచనాకు వచ్చారు. వరి కోతలు మొదలయ్యాయని, అనుకోని ఉపద్రవం ఏది వచ్చినా రైతులకు ఆవేదన మిగులుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'వర్షంతో చాలాచోట్ల ధాన్యం తడిసిపోయింది. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోవటం, రైతులు నష్టపోవటం ఆందోళన కలిగించింది. కళ్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే దగ్గర్లోని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలి. అవి అందుబాటులో లేని చోట దగ్గరలోని ఫంక్షన్ హాళ్లలో నిల్వ చేయాలి'అని రేవంత్ కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోళ్లకు సంబంధించి రోజూ

(మిగతా 2వ పేజీలో)



## నేడే అజహరుద్దీన్ ప్రమాణం

**కేబినెట్ విస్తరణలో ఆయన ఒక్కరికే చోటు**

**మధ్యాహ్నం 12:15 గంటలకు రాజ్‌భవన్‌లో కార్యక్రమం**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గాన్ని శుక్రవారం విస్తరిస్తున్నారు. మాజీ క్రికెటర్

(మిగతా 2వ పేజీలో)

## సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

**ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం**

**2025 నవంబర్ 24న బాధ్యతలు స్వీకరించనున్న కొత్త సీజేఐ**

**సుప్రీం 53వ ప్రధాన న్యాయమూర్తిగా పదవి చేపట్టనున్న జస్టిస్ సూర్యకాంత్**

**దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్**



సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్. గవాయ్ సిఫార్సు మేరకు ఈ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 నవంబర్ 24వ తేదీ నుంచి జస్టిస్ సూర్యకాంత్ నియామకం అమల్లోకి వస్తుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ 2025 నవంబర్ 23న 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని తదుపరి సీజేఐగా నియమించే



## జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ ఆపదమొక్కులు

::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



## డిప్యూటీ సీఎం పదవిపై ఆశలేదు

**పీసీసీ చీఫ్ పెద్ద బాధ్యతే**

**42% బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం**

**మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్**



## మావోయిస్టుల ఫండింగ్ గుట్టురట్టు..

- రూ.400 కోట్ల నిధులు, 400 కిలోల బంగారం?
- ఆపరేషన్ కగార్‌తో లొంగుబాట పడుతున్న మావోయిస్టులు
- వందల కోట్ల పార్టీ ఫండ్‌ను బంగారంగా మార్చినట్లు అనుమానం
- మావోయిస్టుల వద్ద రూ.400 కోట్లు, 400 కిలోల బంగారం ఉన్నట్లు అంచనా
- డొల్ల కంపెనీలు, బినామీ ఖాతాలతో నిధుల మళ్లింపు గుట్టురట్టు
- లొంగిపోయిన మావోల ద్వారా డబ్బు ఆచూకీపై నిఘా వర్గాల ఆరా
- ప్రాణభయంతోనే లొంగుబాటు.. ఆర్థిక ఇబ్బందులతో కాదంటున్న పోలీసులు



## యువతకు ఉద్యోగాల గేట్‌వేగా 'నైపుణ్యం' పోర్టల్, ప్రతి నెల జాబ్ మేళాలు: ముఖ్యమంత్రి చంద్రబాబు

**నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం**

**శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధృవపత్రాల జారీ**

**ఆర్టీఐహెచ్‌తో విద్యార్థుల ఆవిష్కరణల అనుసంధానం**

**నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం

(మిగతా 2వ పేజీలో)

# వరదలోనే వరంగల్

**చెరువులను తలపించిన కాలనీలు.. ఇళ్లలోకి నీరు చేరడంతో బిక్కుబిక్కుమంటూ గడిపిన ప్రజలు**

**పడవల సాయంతో కాపాడిన డీఆర్ఎఫ్ బృందాలు .. లోతట్టు ప్రాంతాల్లో మంత్రి, ఎంపీ, కలెక్టర్ల పర్యటన**

**చెరువులు, నాలాల ఆక్రమణలతోనే ఏటా ఈ పరిస్థితి.. పలు జిల్లాల్లో ఆరుగురు మృతి.. పలువురు గల్లంతు**



వరంగల్ : మోంథా తుపాను దెబ్బకు వరంగల్ నగరం కన్నీరు పెడుతోంది. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు కురిసిన కుంభవృష్టితో వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లోని 141 కాలనీలు వరద నీటిలో చిక్కుకున్నాయి. గురువారం కూడా కాలనీలు, రహదారులపై మోకాలిలోతు నీళ్లు నిలిచి ఉండటంతో జనజీవనం స్తంభించింది. ఇళ్లలోకి వరద నీరు చేరి నిత్యావసరాలు, విలువైన వస్తువులన్నీ తడిసిపోవటంతో ప్రజలు ఆకలిదప్పులతో అలమటించే పరిస్థితి ఏర్పడింది. ముంపు బాధితులను డీఆర్ఎఫ్, ఎస్‌జీఆర్ఎఫ్, పీజీ ఎఫ్‌టీ బృందాలు పడవల సహాయంతో (మిగతా 2వ పేజీలో)



## దేశ ప్రతిష్టను దిగజార్చిన వ్యక్తికి మంత్రి పదవా?

**కాంగ్రెస్ పార్టీ సిగ్గులేకుండా అజహరుద్దీన్‌ను ఎమ్మెల్సీగా నామినేట్ చేసింది**

**జూబ్లీహిల్స్ ఉపఎన్నికప్పుడే ప్రభుత్వానికి మంత్రి పదవి ఇవ్వాలని గుర్తొచ్చిందా?**

**మైనారిటీలను సంతృప్తిపరిచేందుకు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తోంది**

**మీడియా సమావేశంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి**

# మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలి

సాయంత్రం రిపోర్టు తెప్పించుకోవాలని, రిపోర్ట్ ఇవ్వని వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. వర్షాలకు ధాన్యం తడవకుండా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, విధానపరమైన నిర్ణయాలు అవసరమైతే వెంటనే సివిల్ సప్లయిస్ కమిషనర్, సీఎస్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో 16 జిల్లాలపై తుపాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు.

**హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయండి**

వరంగల్‌లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, 24 గంటలు పరిస్థితిని పర్యవేక్షించేందుకు వీలుగా కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రస్థాయిలోనూ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే హైదరాబాద్ నుంచి హైడ్రా బృందాలను, అవసరమైన సామగ్రిని పంపించాలని సీఎస్, డీజీపీలను ఆదేశించారు. వెంటనే అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్డీఆర్ఎఫ్‌సిబ్బందిని తక్షణమే తరలించాలని చెప్పారు. ఎక్కడైనా వరదలో ఇళ్లపై కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగునీరు, ఆహార ప్యాకెట్లు సరఫరా చేయాలని ఆదేశించారు. శుక్రవారం ఉదయం వరంగల్, హుస్నాబాద్ వరద ప్రాంతాల్లో రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేపట్టనున్నారు.

**విద్యుత్‌శాఖ అప్రమత్తంగా ఉండాలి**

ఈదురు గాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం చెప్పారు. రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్‌వేల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను మళ్లించాలని సూచించారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా వైద్యారోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ కలెక్టర్లను అప్రమత్తం చేయాలని ప్రకృతి విపత్తుల శాఖను ఆదేశించారు. వర్షాలతో ఖమ్మం జిల్లాలో డీసీఎం వ్యాన్, డ్రైవర్ వాగులో కొట్టుకుపోవటం దురదృష్టకరమని సీఎం అన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, విపత్తుల నిర్వహణ విభాగం స్పెషల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ పాల్గొన్నారు.

**నిధుల సమస్య లేదు: డిప్యూటీ సీఎం భట్టి**

సహాయ, పునరావాస చర్యలు చేపట్టడానికి నిధుల సమస్య లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలెక్టర్లకు స్పష్టం చేశారు. కలెక్టర్లు ఎస్‌డీఆర్ఎఫ్ నిధులు వినియోగించుకుని 30 రోజుల్లోగా ర్యాటిఫై చేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేబినెట్ సహచరులు ముందుగానే హెచ్చరించడం వల్ల ప్రాణ, భారీ ఆస్తినష్టం జరగకుండా నివారించామని చెప్పారు. రాబోయే 24 గంటలు కలెక్టర్లు, ఇతర అధికారులు తుపాను మాన్యువల్ దగ్గర పెట్టుకొని సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు అప్రమత్తమై పత్తి తడవకుండా టార్పాలిన్లు కప్పడం, గోదాముల్లోకి పత్తి పంటను షిఫ్ట్ చేయడంతో పంటను కాపాడుకోగలిగామన్నారు. విద్యుత్ శాఖ మొత్తం సహాయక చర్యల్లో నిమగ్నమైందని తెలిపారు. దెబ్బతిన్న సబ్‌స్టేషన్లను వెంటనే మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరా ఇబ్బంది లేకుండా చేసినట్లు చెప్పారు.

# మావోయిస్టుల ఫండింగ్ గుట్టురట్టు..

భద్రతా బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ కగార్' దెబ్బకు మావోయిస్టు పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అగ్రనేతల నుంచి సాధారణ దళ సభ్యుల వరకు పెద్ద సంఖ్యలో లొంగుబాట పడుతుండటంతో.. వారి భారీ ఆర్థిక సామ్రాజ్యం గుట్టు మెల్లగా వీడుతోంది. మావోయిస్టులు వివిధ మార్గాల్లో వసూలు చేసిన వందల కోట్ల రూపాయల నగదును బంగారంగా మార్చేశారని, భారీగా బంగారు నిల్వలు దాచిపెట్టారని నిఘా వర్గాలు బలంగా అనుమానిస్తున్నాయి. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణలో అనేక విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఏపీ సహా పలు రాష్ట్రాల్లోని కాంట్రాక్టర్లు, వ్యాపారుల నుంచి సేకరించిన నిధులను మావోయిస్టులు రెండు మార్గాల్లో మళ్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పార్టీ సానుభూతిపరులు, వారి కుటుంబసభ్యుల పేర్లతో డొల్ల కంపెనీలు, బ్యాంకు ఖాతాలు తెరిచి కోట్లాది రూపాయలను అందులోకి మళ్లిస్తున్నారు. మిగిలిన భారీ మొత్తాన్ని, ముఖ్యంగా కొవిడ్ సమయంలో, బంగారంగా మార్చి అడవుల్లోని డంపుల్లో లేదా సురక్షిత ప్రాంతాల్లో దాచిపెట్టినట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం మావోయిస్టుల వద్ద సుమారు రూ.400 కోట్ల నిధులు, 400 కిలోల బంగారం నిల్వలు ఉండవచ్చని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల వెలుగు చూసిన కొన్ని ఘటనలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఝార?ండ్‌కు చెందిన పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎల్ఎఫ్ఐ) నేత దినేశ్ గోపే, తన భార్య బంధువుల పేరిట డొల్ల కంపెనీలు సృష్టించి రూ.20 కోట్లకు పైగా మళ్లించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గుర్తించింది. అలాగే, గతంలో ఓ మావోయిస్టు నేత తన బంధువు వైద్య కళాశాల ఫీజు కోసం ఏకంగా రూ.1.13 కోట్లను బ్యాంకు ఖాతాల ద్వారా బదిలీ చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. అయితే, మావోయిస్టులు లొంగిపోవడానికి ఆర్థిక ఇబ్బందులు కారణం కాదని పోలీసు వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. వారి వద్ద ఉన్న నిధులతో మరో ఐదారేళ్లు పార్టీని



నడపగలరని, కానీ భద్రతా బలగాల ఆపరేషన్లతో ప్రాణభయం పెరిగిపోవడంతోనే లొంగుబాటు బాట పడుతున్నారని విశ్లేషిస్తున్నాయి. లొంగిపోయే ముందు తమ వద్ద ఉన్న డబ్బు, ఆయుధాల లెక్కలను పార్టీకి అప్పగించి వస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం లొంగిపోయిన మావోయిస్టులను కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాల అధికారులు విచారిస్తూ.. దాచిపెట్టిన డబ్బు, బంగారం డంపుల ఆచూకీ కోసం ఆరా తీస్తున్నారు.

# వరదలోనే వరంగల్

పునరావావరదలోనే వరంగల్‌స కేంద్రాలకు తరలించాయి. ఇళ్ల పైకప్పులపై తలదాచుకున్న వారికి డ్రోన్ల ద్వారా ఆహారం అందించారు. గురువారం సాయంత్రానికి వరదనీరు తగ్గినా బురద ఉండడంతో దుర్వాసనతో ప్రజలకు తిప్పలు తప్పలేదు. ఎస్ఆర్ నగర్‌లోని ఓ ఇంట్లోకి వరద నీరు చేరడంతో అనారోగ్యానికి గురై మంచంలో ఉన్న వ్యక్తి నీటిలో పడి చనిపోయాడు. ప్రముఖుల పర్యటన: వరంగల్‌లోని ఎన్ఎన్ నగర్, బీఆర్ నగర్‌లో మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్యశారద గురువారం పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. రామన్నపేటలో మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ అలంకార్ జంక్షన్‌లో వరదనీటి ప్రవాహ తీరును కలెక్టర్ స్నేహ శబరీష్‌తో కలిసి గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. నయీంనగర్ బ్రిడ్జి, జవహర్ కాలనీ, దేవరాజ్ కాలనీ, వడ్డెపల్లి శ్యామల గార్డెన్ ప్రాంతాల్లో బల్దియా కమిషనర్ పర్యటించారు. ఎంపీ కడియం కావ్య లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసానిచ్చారు. ఒక్కసారిగా తన్నుకొచ్చిన వరద: ఐనవోలు మండలం కొండపర్తి చెరువు కట్టకు గండిపడంతో ఆ నీళ్లంతా కొత్తపల్లి, భట్టుపల్లి చెరువు నుంచి నేరుగా బొందివాగు నాలా ద్వారా హంటర్ రోడ్డు పరిసరాలను ముంచెత్తింది. బంధం చెరువు, బెస్తం చెరువు, ఉర్సు రంగసముద్రం చెరువుల మత్తళ్లు పొంగి నగరాన్ని ముంచెత్తాయి. కొన్నిచోట్ల రోడ్లపైకి వచ్చిన నీళ్లలో యువకులు వలలు వేసి చేపలు పట్టారు. వరంగల్ నగరం ఏటా వర్షాకాలంలో ముంపునకు గురవుతోంది. ముఖ్యంగా బెస్తం చెరువు, ఉర్సు రంగ సముద్రం, బంధం చెరువు, వడ్డెపల్లి చెరువు, గోపాల్‌పూర్ చెరువు, చిన్నవడ్డెపల్లి చెరువు, బొందివాగు నాలా, కట్టమల్లన్న నుంచి చిన్నవడ్డెపల్లికి వచ్చే నాలా, అగర్తాలా నాలా, సాకారాశి కుంట నాలా తదితర నీటి వనరులు అక్రమణకు గురికావడంవల్లే ఈ పరిస్థితి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సరైన మురుగు నీటి నిర్వహణ వ్యవస్థ లేకపోవడం కూడా ముంపునకు కారణమవుతోంది. రూ.100 కోట్లతో నయీంనగర్ నాలాను పటిష్టం చేయటంతో కొన్ని కాలనీలు వరద ముంపు నుంచి తప్పించుకున్నాయి. 2020 సెప్టెంబర్‌లో భారీ తుపాన్‌కు వరంగల్ నగరంలో వరద ముంచెత్తి ఏడుగురు వ్యక్తులు కొట్టుకుపోయారు. 171 కాలనీలు వారం రోజులపాటు జలదిగ్బంధంలో ఉన్నాయి. ఐదేళ్ల తరువాత మోంథా తుపాను వరంగల్‌ను అతలాకుతలం చేసింది. నగరంలోని 141 కాలనీలు వరద గుప్పిట్లో చిక్కుకున్నాయి.

# దేశ ప్రతిష్టను దిగజార్చిన వ్యక్తికి మంత్రి పదవా?

**మీడియా సమావేశంలో**

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్: దేశ పరువుప్రతిష్టలను దెబ్బతీస్తూ మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై గతంలో నిషేధానికి గురైన మాజీ క్రికెటర్ అజహ రుద్దీన్‌ను కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి దుయ్య బట్టారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఆయన్ను ఇప్పుడు హడావుడిగా ఎవరిని ఉద్ధరించేందుకు మంత్రిని చేస్తున్నారని నిలదీశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు మంత్రి పదవి ఇవ్వడం చట్ట విరుద్ధమైనప్పటికీ అధికార కాంగ్రెస్ దిగజారి వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గత 22 నెలలుగా లేనిది జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ముందే మైనారిటీల సంక్షేమం కోసం మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వానికి గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్ కక్కుర్తి పడుతోందని.. మైనారిటీలను సంతృప్తిపరిచేందుకు ఎన్నికల




కోడ్‌ను ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కనపడితే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు వంగి వంగి సలాం కొడుతున్నారని.. కుహనా లౌకికవాదం, బుజ్జగింపు రాజకీయాలతో కాంగ్రెస్%-%బీఆర్ఎస్ మజ్లిస్‌కు రక్షణ కవచంలా వ్యవహరిస్తున్నాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉపఎన్ని కలో కాంగ్రెస్ ముసుగులో మజ్లిస్ అభ్యర్థే పోటీ చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. గోరక్షణ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పశువుల రవాణా, స్లాటర్ హౌస్‌ల నిర్వహణ విషయంలో కఠిన నిబంధనలున్నా పోలీసులు పూర్తిగా మాఫియా చేతుల్లో కీలుబొమ్మలుగా మారారని ఆరోపించారు. స్లాటర్ హౌస్ మాఫియా పశువుల అక్రమ రవాణాలో కీలకపాత్ర పోషిస్తోందని.. దీన్ని అరికట్టడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందని విమర్శించారు. ఘట్‌కేసర్‌లో గోరక్షక్ సేవకుడు ప్రశాంత్ కుమార్ (సోనూసింగ్)పై తుపాకీతో కాల్పులకు పాల్పడిన మజ్లిస్ నేత మహ్మద్ ఖురేషీపై గతంలోనే అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. పోలీసుల బాధ్యతను గోరక్షకులు నిర్వహిస్తుంటే చట్టాన్ని ఉల్లంఘించి గోవులను అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోకపోగా గోరక్షకులపైనే అక్రమ కేసులు బనాయించి బెదిరిస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ న్యూ బోయిగూడ, గోల్నాక ప్రాంతాల్లోని స్లాటర్‌హౌస్‌లను వెంటనే నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో 39 అక్రమ స్లాటర్ హౌసులపై తాను గతంలో సీఎం, సీఎస్‌లకు లేఖలు రాశానని, వాటిపై తీసుకున్న చర్యలు ఏమిటో వెల్లడించాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కూడా అక్రమ స్లాటర్ హౌసుల్లో భాగస్వాములని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

# నేడే అజహరుద్దీన్ ప్రమాణం

మహ్మద్ అజహరుద్దీన్ ఒక్కరినే కేబినెట్‌లోకి తీసుకోనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు ఆయనతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు గవర్నర్ కార్యదర్శి సీఎస్‌కు లేఖ రాశారు.

**ఈసీ ఉత్తర్వులనుబట్టే..**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో మైనారిటీలను మచ్చిక చేసుకునేందుకే అజహరుద్దీన్‌ను ప్రభుత్వం మంత్రివర్గంలోకి తీసుకుంటోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీన్ని అడ్డుకోవాలని.. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమే అవుతుందని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేసింది. గతంలో గోవాలో ఇలాగే ప్రమాణస్వీకార ఏర్పాట్లు జరుగుతుంటే కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని ఆ కార్యక్రమాన్ని అడ్డుకున్నట్లు పేర్కొంది. బీజేపీ నేతల ఫిర్యాదుపై సుదర్శన్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి సమాచారం ఇచ్చారు. ఈసీ ఇచ్చే ఉత్తర్వులను అనుసరించి ఆయన కార్యాచరణ ఉండనుంది.

**ఏ శాఖ ఇస్తారో?**

అజహరుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నాక ఆయనకు ఏ శాఖను కేటాయిస్తారన్న అంశంపై జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. ఆయనకు కీలకమైన పదవిని అప్పగిస్తారా లేక మైనారిటీ సంక్షేమ శాఖతో సరిపుచ్చుతారా అనే చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ నుంచి మహమూద్ అలీకి రెండు దఫాల్లోనూ కీలకమైన హెూం, రెవెన్యూ శాఖలను కేసీఆర్ అప్పగించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన దగ్గర ఉన్న శాఖలను ఇచ్చే పక్షంలో పెద్దగా మంత్రుల శాఖల్లో మార్పులు ఉండకపోవచ్చుని.. లేదంటే మంత్రుల శాఖలు స్వల్పంగా మారే అవకాశం ఉంటుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ ఆపదమొక్కులు

**::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఆపద మొక్కులు మొక్కుతోందని గురువారం ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ ఎన్నికలో గెలుపు కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దా నాలు చేయడం, మాజీ క్రికెటర్ అజహరుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రు లు గతంలో ఎప్పుడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడి చేయడం చూ స్తుంటే కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉన్నట్లు తెలిసిపోతోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహి స్తున్నట్లు కనిపిస్తోందని, జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి ఇదే సరైన సమయమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

## డిప్యూటీ సీఎం పదవిపై ఆశలేదు

**పీసీసీ చీఫ్ పెద్ద బాధ్యతే.. 42% బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం**

**మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్**

నిజామాబాద్ సిటీ: ఉప ముఖ్యమంత్రి పదవిపై తనకు అస్సలు ఆశ లేదని.. పీసీసీ చీఫ్‌గా చాలా సంతృప్తిగా ఉన్నానని మహేశ్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీపీసీసీ చీఫ్ పదవి బరువు బాధ్యతలతో కూడుకున్న చాలా పెద్దదన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 100 అసెంబ్లీ సీట్లు గెలుస్తుందని మహేశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. మాజీ ఎంపీ అజహరుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా బీజేపీ అడ్డుపడుతోందని ఆయన మండిపడ్డారు. ఏది ఏమైనప్పటికీ కచ్చితంగా మంత్రివర్గంలోకి తీసుకొని తీరుతామని స్పష్టం చేశారు. డిసెంబర్‌లో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేయనున్నట్లు మహేశ్‌గౌడ్ తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కె నగేశ్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, రాజమహేందర్, జావేద్ అక్రం తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాల గేట్‌వేగా 'నైపుణ్యం' పోర్టల్, ప్రతి నెల జాబ్ మేళాలు: ముఖ్యమంత్రి చంద్రబాబు

రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్‌వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 నాటికి 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ము ఖ్యమంత్రి అన్నారు. ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజ కవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగ స్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలని అన్నారు. గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ము ఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభి వృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్న తాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.

**క్లస్టర్ల ఆధారంగా నైపుణ్య శిక్షణ : లోకేశ్**

క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని, స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరులను అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా 'నైపుణ్యం' పోర్టల్‌ను తీర్చిదిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలో ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నైపుణ్యం పోర్టల్ నుంచి ఏఐ ద్వారా అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను రూపొందించుకునే వెసులుబాటు కల్పించినట్టు వెల్లడించారు. వాట్సప్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్ని శాఖలు, విభాగాల డేటా బేస్‌ను సమీకృతం చేసి నిజమైన నిరుద్యోగులను గుర్తిస్తున్నామని అధికారులు వివరించారు. ఎక్కడ, ఏ రంగంలో శిక్షణ అందిస్తున్నాం, జాబ్ మేళాలు ఏ ప్రాంతంలో నిర్వహిస్తున్నాం, ఏయే సంస్థల్లో ఎలాంటి ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనే దానిపై పోర్టల్ నుంచి అభ్యర్థులకు సమాచారం అందేలా తీర్చిదిద్దామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఉద్యోగార్థులు ఇంటర్వ్యూలకు సిద్ధమయ్యేలా ఏఐ సిమ్యులేటర్ సైతం నైపుణ్యం పోర్టల్‌లో అందుబాటులో ఉందన్నారు.

# సునీత విజయమే మన లక్ష్యం - ప్రతి ఓటరు వద్దకు వెళ్లి ప్రజలకు వివరించండి : వద్దిరాజు




## బీఆర్ఎస్ కార్యకర్తలకు వద్దిరాజు, గంగుల, పోచంపల్లి, కాలేరు, పెద్ది దిశానిర్దేశం

హైదరాబాద్ బ్యూరో (వాయిస్ టుడే న్యూస్): హైదరాబాద్ యూసఫ్‌గూడలోని బీఆర్ఎస్ అభ్యర్థి లిమాగంటి సునీతలి కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్య సమావేశంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు లివద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి లిలిగంగుల కమలాకర్, ఎమ్మెల్సీ లిలిపోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే లిలికాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే లిలిపెద్ది సుదర్శన్ రెడ్డిలి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. "లిబీఆర్ఎస్ అభ్యర్థి సునీత గారికి ఘన విజయం సాధించడమే మనందరి లక్ష్యం. ప్రతి ఓటరు వద్దకు వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలు, అలాగే కాంగ్రెస్ పాలనలో కొనసాగుతున్న విధ్వంసక పరిస్థితులను ప్రజలకు వివరించాలిలి" అని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

అలాగే ప్రచారాన్ని మరింత ముమ్మరం చేస్తూ, క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. నవంబర్ 2న జరగనున్న లిబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు రోడ్‌షోలిను వేలాదిమంది పాల్గొనేలా విజయవంతం చేయాలని ఆయన, గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ లిబండారు రాజ్‌కుమార్ పటేల్, నాయకులు లిలిఆశీస్ కుమార్ యాదవ్, లిలివాసాల వెంకటేష్, లిలిపవన్ రెడ్డిలి తదితరులు పాల్గొన్నారు.



## యూసఫ్ గూడ డివిజన్ ప్రగతినగర్‌లో ఎంపీ వద్దిరాజు విస్తృత ప్రచారం

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యూసఫ్ గూడ డివిజన్ లో విస్తృత ప్రచారం చేశారు. ప్రగతినగర్ లోని సాయిరాం మనోహర్ అపార్టుమెంటులో గురువారం సాయంత్రం ఎంపీ రవిచంద్ర ప్రతి అంతస్తు ఎక్కి"డోర్ టూ డోర్"వెళ్లి కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను గెలిపించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా ఓటర్ల నుంచి సానుకూల స్పందన వ్యక్తమయింది, ఎంపీ రవిచంద్ర ను అపార్టుమెంట్ వాసులు శాలువాలతో సత్కరించారు.ప్రచారంలో ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేష్, పవన్ రెడ్డిలతో పాటు వివిధ పోలింగ్ స్టేషన్ల ఇంఛార్జీలు పాల్గొన్నారు.





## కూలిన వీరబ్రహ్మేంద్రస్వామి ఇల్లును పునర్దించాలి

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే నిర్మాణం చేపట్టాలి

### బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి

హైదరాబాద్ (వాయిస్ టుడే): తుఫాను ప్రభావంతో కడపలోని బ్రహ్మంగారి మఠం లోని వీరబ్రహ్మేంద్రస్వామి పురాతన నివాసం కూలిపోవడం జరిగిందని వెంటనే పునః నిర్మించాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. బ్రహ్మంగారి ఇల్లు సాంస్కృతిక సంపద అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కుందారం గణేష్ చారి తెలంగాణ విశ్వబ్రాహ్మణు లతో కలిసి కడప జిల్లాకు వెళ్లి కూలిన బ్రహ్మంగారి ఇంటిని పరిశీలించారు. అనంతరం భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా తక్షణమే ఇంటిని నిర్మాణం చేసి అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ చారి మాట్లాడుతూ భూత భవిష్యత్తు వర్తమానం గురించి 400 సంవత్సరాల క్రితమే సమాజానికి బోధించిన మహనీయుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు. అలాంటి మహనీయులు ప్రపంచంలో ఇప్పటివరకు భవిష్యత్తులో జరిగేది జరగబోయే దాని గురించి తెలియజేసింది బ్రహ్మంగారు ఒక్కరేనని తెలిపారు. కడప జిల్లాలోని బ్రహ్మంగారి ఇంటికి ఎంతో చరిత్ర ఉందని తుఫాను ప్రభావంతో స్తంభాలు కృంగి ఇల్లు పడిపోవడం బాధాకరమన్నారు. భక్తులు మనోవేదనకు గురవుతున్నారని తక్షణమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి అతి తొందరగా నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా చారిత్రకమైన నివాసాన్ని దైవ క్షేత్రం గా గుర్తించి పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, అక్కినపల్లి శ్రీనివాస్ చారి, ముత్తోజు మధు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌కు క్రిస్టియన్ ప్రముఖుల సంపూర్ణ మద్దతు

### వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో సమావేశం

### – మాగంటి సునీత విజయానికి మద్దతు



హైదరాబాద్‌లోని ఇందిరానగర్‌లో గురువారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు లివద్దిరాజు రవిచంద్రలి ఆధ్వర్యంలో క్రిస్టియన్ ప్రముఖులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లిపెద్ది సుదర్శన్ రెడ్డి, తెలంగాణ ఫుడ్స్ ఛైర్మన్ లిలిరాజీవ్ సాగర్, బీసీ కమిషన్ సభ్యులు లిలిశుభప్రద్ పటేల్, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లిలిలక్ష్మణ్ రావు, సీనియర్ నాయకుడు లిలిగోసుల శ్రీనివాస్ యాదవ్‌లి తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన క్రిస్టియన్ ప్రముఖులు లివిద్యాసాగర్ రావు, లిలిజోసెఫ్ నాగేశ్వర్, లిలివిజయ్ కుమార్, లిలిరాకేష్, లిలివిలియం, లిలిప్రశాంత్, లిలిలియో లూయిస్, లిలిసల్మాన్ రాజ్, లిలిఉదయ్ బాబు మోహన్, లిలిమోజెస్‌లి తదితరులు బీఆర్ఎస్ ప్రభుత్వ పట్ల విశ్వాసం వ్యక్తం చేశారు. వద్దిరాజు రవిచంద్ర, సుదర్శన్ రెడ్డి, రాజీవ్ సాగర్ మాట్లాడుతూ.. "లితెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సుపరిపాలనలో మైనారిటీల సంక్షేమం, సముద్ధరణ, భద్రత కోసం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. విద్య, ఉపాధి, సబ్సిడీలు, చర్చి అభివృద్ధికి కేటాయించిన నిధులు మైనారిటీల అభ్యున్నతికి నిదర్శనంలి" అని తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ ప్రముఖులు స్పందిస్తూ, "మేము తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ భాగస్వాములమే. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గారికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాంలి" అని ప్రకటించారు. సమావేశం ముగింపులో అందరికీ శుభం కలగాలని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.

## నష్టపరిహారం ఇవ్వాల్సిందే

### ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ చైర్మన్ పులిగారి గోవర్ధన్ రెడ్డి



చేయని నేరానికి శిక్షకు గురైతే నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ న్యాయవాదుల జేఏసి రాష్ట్ర కన్వీనర్, పం చాయతిరాజ్ ట్రిబ్యూనల్ మాజీ సభ్యులు పులిగారి గోవర్ధన్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కవాడిగూడలోని జేఏసి కార్యాలయంలో జరిగిన స మావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య, సంక్షేమ రాజ్యమైన భారతదేశంలో ప్రతి ఒక్కరికి జీవించే ప్రధామిక హక్కును భారత రాజ్యాంగం కల్పించిందని ఆయన చెప్పారు. దేశంలోని పౌరు లకు ఎప్పుడైనా నష్టం, కష్టం, బాదలు, అగౌరవాలు కలిగినప్పుడు నష్టాన్ని తీసుకోవడం, నష్టపరిహారాలు పోందడం రాజ్యాంగంలో కల్పించడం జరిగిం దన్నారు. ఉదహారణకు వినియోగదారుల ఫోరం, మోటారు వాహానాల ట్రిబ్యూనల్ వ్యక్తిని అగౌరవ పరిస్తే, డ్యామేజ్ కోసం సివిల్ కోర్టులు, భూ ములను ఆక్రమిస్తే లాండ్ గ్రాబింగ్ కోర్టులు ఉన్నాయని, తప్పుడు అభియోగాల కారణంగా శిక్షపడి జైలుపాలైన వ్యక్తికి నష్టపరిహారం చెల్లించే వ్యవస్థ లేదని ఆయన వెల్లడించారు. అలాంటి వ్యక్తులకు నష్టపరిహారం చెల్లించే అంశాన్ని సుప్రీంకోర్టు పరిశీలించడం అభినందనీయమన్నారు.




## ఓయూలో కొనసాగుతున్న అధ్యాపకుల నిరసన

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ప్రమోషన్లలో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఆఅధ్యాపకులు గత 26రోజులు గా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే గురువారం ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) ఆధ్వర్యంలో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ వద్ద భోజన విరామంలో ఆందోళన చేపట్టారు. ఔటా అధ్యక్షుడు ప్రొఫెసర్ బి.మనోహర్ మాట్లాడుతూ.. ఇటీవల యూనివర్సిటీలో నిర్వహించిన సీఏఎస్ ఇంటర్వ్యూల్లో ఎన్నడూ లేని విధంగా 48 మంది అధ్యాపకులను రిజెక్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలు, ఉత్తమ పరిశోధనలు చేస్తున్న అధ్యాపకులకు సైతం ప్రమోషన్స్ ఇవ్వకుండా రిజెక్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చేలా యూనివర్సిటీ అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని అధ్యాపకులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు సురేష్కుమార్, సంధ్యారెడ్డి, పద్మజ, ఎం.వి. రమణారావు, రమేష్, అపర్ణ, మాధురి, శశికళ, సుజాత, పి.రమేష్, నతానియల్, మెలిసా ఎలెన్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు బకాయిలు చెల్లించాలని 4న జిల్లా కలెక్టరేట్ల ముట్టడి

### బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

హైదరాబాద్,అక్టోబర్ 30: విద్యార్థుల ఫీజు బకాయిలు, స్కాలర్ షిప్ లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం బర్కత్ పుర లో కళాశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు కోతలు విధించడం సరికాదని, ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజా ప్రతినిధుల జితాలలో, అధికారుల జీతాలలో కోతలు, ఆంక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం రూ. 1.40లక్షల కోట్లు అప్పు తెచ్చిందని, రూ.3లక్షల కోట్లు పన్నుల రూపేనా ఆదాయం వచ్చిందని, దాదాపు రూ.6లక్షల కోట్లు ఆదాయం వచ్చినా అన్నింటికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ.. ఫీజుల బకాయిలు విడుదలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను వేలం వెయ్యద్దని, ఆ భూముల్లో సంక్షేమ హాస్టల్స్, గురుకుల భవనాలను, ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. మూసీ సుందరీకరణ పట్ల చూపిస్తున్న శ్రద్ధను విద్యార్థుల ఉజ్వల భవిష్యత్పై ప్రభుత్వం చూపడం లేదని ఆయన విమర్శించారు. విద్యార్థులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజులు వచ్చాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నేతలు రాహుల్, నవీన్, విజయ్, అజయ్, అర్జున్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఖబర్దార్ మా నాయకుడిపై తప్పులు ప్రచారాలు చేయవద్దు..

### కోట్లలో ఖర్చుపెట్టి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న కేటీఆర్



జూబ్లీహిల్స్, అక్టోబర్ 30 ( వాయిస్ టుడే): వెంగళరావు నగర్ డివిజన్ జవహర్ నగర్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హైదరాబాద్ రవి కిరణ్ మాట్లాడుతూ గతంలో ఉన్న బి ఆర్ ఎస్ ఎమ్మెల్లే వెంట ఉన్నారు అందరికి తెలిసిందే రౌడీలే కదా.. మా స్థానికంగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను రౌడీలు చెప్పడం ఎంతవరకు న్యాయం.. చూపెట్టాలి ఏ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ ఉంది.. తప్పులు అపోహాలు చేయకండి.. రౌడీలు ఎవరు మీరు ప్రచార వాహనాలు వెళుతుంటే కాల్చేస్తారా.. నవీన్ యాదవ్ ను చూసుకుంటానని అంటారా... నవీన్ యాదవ్ ప్రజలకి ఎన్నో సేవ లు చేశారు.ఏంతో మందికి సహాయం కూడా చేశారు. ఖబర్దార్ వి ఆర్ ఎస్ నాయకులారా నోరు జారొద్దు.. మళ్లీ మా నాయకుడు పై వస్తే ఎమ్మార్పీఎస్ నాయకులు సహించేది లేదని తెలిపారు . ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ ఇంచార్జ్ ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు భీమ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు జీవన్ కరుణాకర్ సైలు పాల్గొన్నారు.



## కోటి దీపోత్సవ పూజకు ఆహ్వానిస్తూ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఆహ్వానము

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30(వాయిస్ టుడే): నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ నివాసంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరషన్ లో ప్రగతి నగర్ బతుకమ్మ ఘాటు వద్ద శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజి వారి దివ్య ఆశీస్సులతో శుభంకారి సేవా సమితి నిర్వహించే కోటి దీపోత్సవానికి ముఖ్య అతిధిగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కలిసి 6/11/2025 గురువారం నుంచి 10/11/2025 సోమవారం వరకు ప్రతి రోజు సాయంత్రం 5:00ఎం గంటలకు ప్రతీనగర్ బతుకమ్మ ఘాట్ వద్ద ధార్మిక ప్రవచనం పూజా కార్యక్రమనికి రావాలని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందచేసిన ఆలేటి శ్రీనివాసరావు చైర్మన్ ఎస్.వి.సి ఇన్ఫ్రా డెవలపర్స్, దుగ్గిరాల యాజ్ఞ వాల్క్య దిలీప్ కుమార్ శర్మ ( శుభంకరి సేవా సమితి వ్యవస్థాపకులు లక్ష్మీ గణపతి సుబ్రహ్మణ్య దేవి ఉపాసకులు) ...

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 31 అక్టోబరు 2025



## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 50వేల మెజార్టీతో గెలుపొందడం ఖాయం

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, అక్టోబర్ 30(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలందరు పెద్ద ఎత్తున తమ మద్దతు తెలియజేస్తున్నారని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలు యువకుల మద్దతు కాంగ్రెస్ కు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రమేష్ గురువారం వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనపై ధ్వజమెత్తారు ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు దోచుకు తిన్నారని విమర్శించారు ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాలని నిర్ణయించుకున్నారన్నారు .ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి సుబ్బారావు నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, కిలారిమనోహర్, మందలపుసాయిబాబు, హనుమంతరావు, మల్లేష్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలపై వేధింపుల నివారణ - అవగాహన సదస్సు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30(వాయిస్ టుడే): మహిళల భద్రత, రోడ్డు రక్షణ మరియు సైబర్ నేరాల నివారణ కోసం షీ టీం, బాలానగర్ ఆధ్వర్యంలో భాగ్యరధి డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహిళలపై వేధింపులు, సైబర్ నేరాలు మరియు రోడ్డు భద్రతపై విద్యార్థులకు విలువైన సూచనలు ఇవ్వబడ్డాయి.

సర్వైలెన్స్ మరియు సైబర్ క్రైమ్‌పై జాగ్రత్తగా ఉండాలి.

మొబైల్ ఫోన్‌కి అవసరంలేని యాప్స్‌కి అనుమతులు ఇవ్వకూడదు.

ఫోన్‌లో అన్ని సేఫ్టీ సెట్టింగ్స్ ఆన్ చేయాలి మరియు టీ సేఫ్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి.

ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 చేసి, 8 నొక్కితే మొబైల్ ట్రాకింగ్ ప్రారంభమవుతుంది. ప్రతి 2 నిమిషాలకు ఒకసారి భద్రతా అలర్ట్‌లు వస్తాయి.

రోడ్డు భద్రత: బైక్ నడిపేవారు మరియు వెనుక కూర్చునే వారు ఇద్దరూ సరైన హెల్మెట్, నీ ప్యాడ్స్, గ్లోవ్స్ ధరించాలి.

మత్తు పదార్థాల వినియోగం మానుకోవాలి మరియు మంచి ప్రవర్తన నైతికతను పాటించాలి.

మహిళలపై వేధింపులపై సవరణ చేసిన చట్టం ప్రకారం శిక్ష 14 సంవత్సరాల నుంచి జీవిత ఖైదు లేదా మరణదండన వరకు విధించబడుతుంది.

ప్రిన్సిపల్: నవీన్ రాజ్, డైరెక్టర్: నల్ల జై శంకర్ గౌడ్, షీ టీమ్ బాలానగర్ సభ్యులు:
లాల్‌బహదూర్ - ASI జి.శివయ్య – హెడ్ కానిస్టేబుల్ రాజేష్ – హెడ్ కానిస్టేబుల్
సునీల్ కుమార్ – పోలీస్ కానిస్టేబుల్, సైనితిషా –ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ సదస్సులో పాల్గొన్నారు.



## మన బ్రతుకులకు భరోసానిచ్చిన "కారు గుర్తు"కు ఓటువేయాలి

**బిఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలి**

**బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30(వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని 103 – బోరబండ డివిజన్ బాబా సైలానీ నగర్ లో బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ , మాగంటి సునీత గోపీనాథ్ మద్దతుగా వారి కుమార్తెలు దీక్షిత, అక్షిత లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బిఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి "చెయ్యి" చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బ్రతుకులకు భరోసా నిచ్చిన బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్ పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# "అప్పుల్లో వాటా ఇచ్చారు.. మాకు ఆస్తుల్లో, సంపదలో వాట ఇవ్వరా?" : ఎంపీ ఆర్. కృష్ణయ్య

## బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా కొండ దేవయ్య పటేల్

హైదరాబాద్, అక్టోబర్ 31 (వాయిస్ టుడే): హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని అశోక హోటల్‌లో 130 బీసీ కుల సంఘాలతో ఎంపీ, బీసీ జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ జేఏసీ (BC-JAC) రాష్ట్ర సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ బీసీ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, బీసీ మేధావులు పాల్గొన్నారు.

సభాధ్యక్షతను బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ .. "బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టబద్ధమైన రిజర్వేషన్లు ఇవ్వాలి. పార్టీలు అనుకూలంగా ఇస్తే కాదు, చట్టం ప్రకారం రావాలి. మాకు బిచ్చం వద్దు, న్యాయం కావాలి. రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు మా పోరాటం ఆగదు," అని స్పష్టంగా చెప్పారు.

తదుపరి నవంబర్ రెండో వారం నుండి రాష్ట్రవ్యాప్తంగా బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. "దేశం మన వైపు చూస్తోంది. భారతదేశంలో బీసీ ఉద్యమం తెలంగాణ నుంచే ప్రారంభమైంది. మన ఉద్యమం పెరుగుతున్న కొద్దీ ప్రభుత్వాలు భయపడుతున్నాయి. కేసులు పెట్టడం, అరెస్టులు



చేయడం అన్యాయం. కానీ పోరాటం ఆగదు," అని తెలిపారు. అలాగే ఆయన వ్యాఖ్యానిస్తూ.. "76 ఏళ్లుగా బీసీలను అన్యాయంగా పక్కనబెట్టారు. అప్పుల్లో వాటా ఇచ్చారు%ా% అయితే ఆస్తుల్లో, సంపదలో వాటా ఎందుకు ఇవ్వరు? రిజర్వేషన్ వ్యతిరేకులు మనకు ఆటంకం కలిగిస్తున్నారు. రెడ్డి జాగృతి కేసులు వేయడం అన్యాయం. మన నోటిలో అన్నం ముద్ద లాగేస్తున్నారు," అని మండిపడ్డారు. కృష్ణయ్య మరింతగా పేర్కొన్నారు.

"బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదు. గతంలో మనం కొట్లాడి గురుకులాలు, హాస్టళ్లు, ఫీజు రీయింబర్స్మెంట్ సాధించుకున్నాం. ఇక రాజ్యాధికారమే మన లక్ష్యం. ఉస్మానియా యూనివర్సిటీ మరోసారి వీరవిజృంభన చేయాలి," అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. "బీసీ ఉద్యమం బలంగా సాగేందుకు అన్ని కుల సంఘాలు ఐక్యంగా రావాలి. బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా ఆర్. కృష్ణయ్య నన్ను నియమించడం గౌరవంగా భావిస్తున్నాను. ప్రతి నియోజకవర్గానికి బీసీ కోఆర్డినేటర్లను త్వరలో ప్రకటిస్తాము," అని తెలిపారు.

అందరూ ఏకమై మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రంలో 60% బీసీలు ఉన్నారు. వారికి విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం కొనసాగుతుంది. కులగణనలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రాజ్యాంగ సవరణకు మేము మద్దతు ఇస్తాం. రాహుల్ గాంధీ బీసీ హక్కుల సాధనలో ముందుండాలి," అని అన్నారు.

సభలో పాల్గొన్న నేతలు మూడు ప్రధాన రాజకీయ పార్టీలు బీసీ హక్కుల కోసం కలిసిరావాలని పిలుపునిచ్చారు. "బీసీలకు న్యాయం చేయని పార్టీలు ప్రజా క్షేత్రంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది," అని హెచ్చరించారు.



## కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుల్లపల్లి ఇండస్ట్రీ ఏరియాలో "ప్యూర్ ఓ నేచురల్ వేర్వాస్ ఎగ్జిక్యూటివ్" కంపెనీ లో గణేష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ లో పనిచేస్తున్న గణేష్ మానేయడం జరిగింది... గణేష్ అనే కార్మికుడు కి ఒక నెల వేతనం, 35000/– వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా గణేష్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు, అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు గణేష్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ప్యూర్ ఓ నేచురల్ వేర్వాస్ ఎగ్జిక్యూటివ్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఒక నెల వేత్తనం మొత్తం 35000/– వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు గణేష్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.



## నియోజకవర్గంలోని వివిధ వివాహ శుభకార్యాలకు హాజరైన నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30(వాయిస్ టుడే): వివిధ వివాహ శుభకార్యాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దిల యాదిరెడ్డి, ఓ బి సి రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపుకై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం



వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 30 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ లో ఇంటింటా ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆరోగ్య వైద్య శాఖ మంత్రివర్యులు దామోదర్ నరసింహ, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గోనె ఎల్లప్ప, యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి మల్ల భాను, గడ్డం కిరణ్, అక్కిన సతీష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు , అన్ని మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

చేవెళ్ల...అక్టోబర్30(వాయిస్ టుడే)షాబాద్ మండలం కుమ్మరి గూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ సంగ అధ్యక్షులు గుళ్ళ లక్ష్మీనారాయణ మరియు వారితో పాటుగా 10 మంది నాయకులు ఈ రోజు కుమ్మరిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యకులు గుడిసె రంగయ్య అధ్యక్షతన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ చేతుల మీదుగా కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు ... వీరితో పాటుగా కుమ్మరి నర్సింలు , కుమ్మరి చంద్రయ్య , జనం పెట్ ఆంజనేయులు , గొల్ల అనంతయ్య , శీలం మల్లేష్ , చెక్కల రమేష్ , మల్లయ్య గారు పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రముఖ పారిశ్రామిక వేత్త ముక్కామల సురేంద్రబాబు అనారోగ్యంతో మృతి



కృష్ణా జిల్లా ప్రతినిధి–గన్నవరం : ప్రముఖ పరిశ్రమకవేత్త ముక్కామల సురేంద్రబాబు(65) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు భార్య ఉన్నారు.ఆయనను టవల్స్ కంపెనీ సురేంద్రబాబు అంటే గుర్తు తెలియని వ్యక్తి ఎవరు ఉండరు. ఆపదలో ఉన్న వారు అడిగితే వెంటనే లేదనకుండా దంపతులు ఇద్దరు సహాయ కార్యక్రమాలు చేసేవారు వామపక్ష పార్టీలకు ఆర్థిక తొర్పాటు అందించే వారు. ఆయన భౌతికకాయానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్రావు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు మాజీ ఎంపీ మాగంటి బాబు, మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకట బాలవర్ధన్ రావు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్, తణుకు ఎమ్మెల్యే ఆరుమూడి రాధాకృష్ణ, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, మణిపాల్ ఆసుపత్రి అధినేత సురేష్, సినీ నిర్మాత ప్రముఖ బిల్డర్ కేఎల్ నారాయణ, సెయింట్ జోన్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రముఖ పారిశ్రామికవేత్తలు బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, అంజిబాబు, గన్నవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి కృష్ణా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వర రావు,రాష్ట్ర ఎస్ టి యు మాజీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం, కార్యవర్గ సభ్యులు కట్టవరపు విజయరావు, చాగంటిపాటి వెంకటేశ్వరరావు,చాగంటి పాటి భవాని ప్రసాద్, కొండపాటూరు శేషగిరిరావు,నగర ప్రముఖులు విశ్రాంత అధ్యాపకులు గన్నే వెంకట్రావు, రిటైర్డ్ డి ఈ ఈ శ్రీనివాసరావు,గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మన్నే సుందర్రావు, బిబి గూడెంసర్పంచ్ మాజీ బోయపాటి పూర్ణచంద్రరావు, నల్లబాబు) బోయపాటి మురళీకృష్ణ ( బుల్లి య్య,) తదితరులు ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గురువారం ఉదయం 11 గంటలకు అంతిమయాత్రలో వేలాది మంది పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

**క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి**

**తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించిన కలెక్టర్**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: భారీ వర్షం కారణంగా వరద ఉధృతి పెరగడంతో గ్రేటర్ నగరంలోని పలు వరద ప్రభావిత ప్రాంతాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో సహాయక చర్యలను గురించి విధుల్లో ఉన్న అధికారులతో ఆయా కాలనీల పరిస్థితులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.వరద తీవ్రత అధికంగా ఉన్న కాలనీల్లో తాజా స్థితిగతులను అడిగి తెలుసుకుని రెవెన్యూ, పోలీస్, ఎస్డిఆర్ఎఫ్,ఎన్డిఆర్ఎఫ్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ డిఆర్ఎఫ్ బృందాలు అందిస్తున్న సహాయక చర్యలను కలెక్టర్ పరిశీలించారు. గోపాలపూర్ ఊర చెరువుతో పాటు ప్రగతి నగర్,వివేక్ నగర్,అమరావతి నగర్,100 ఫీట్లరోడ్డు,సమ్మయ్య నగర్ ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోని కాలనీలు వరద నీటిలో చిక్కుకోగా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి తక్షణ సహాయక చర్యలకు ఆదేశించారు.

అక్కడనుండి హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ ప్రాంతంలో నివసిస్తున్న ఒక కుటుంబం వరదలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారం రావడంతో కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆ ప్రదేశానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని సహాయక చర్యల్లో పాల్గొంటున్న డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో బోటులో బయటకు తీసుకువచ్చి పునరావాస కేంద్రానికి తరలించారు. సీఎస్ఆర్ గార్డెన్ సమీపంలో వరద ముంపు తీవ్రంగా ఉండడంతో అక్కడ ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలకు చెందిన 470 మంది విద్యార్థినులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా డిఆర్ఎఫ్ సిబ్బంది లైఫ్ బోట్ల ద్వారా హాస్టల్ నుండి బయటకు తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా హసన్‌పర్తి లోని డిగ్రీ కళాశాలకు,సుబ్బయ్య పల్లి లోని కళాశాలకు,మడికొండలోని బాలికల కళాశాలకు తరలించారు. విద్యార్థినులను అధికారులు,సహాయక బృందాలు సురక్షితంగా తరలిస్తుండగా కలెక్టర్ అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. హనుమకొండలోని అలంకార్ జంక్షన్ తో పాటు కాపు వాడలో వరద ముంపు గురైన కాలనీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరద ముంపు గురైన కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. వరద నీటి వల్ల ముంపునకు గురైన ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు వరద ప్రభావ పరిస్థితులపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ పర్యటనలో హనుమకొండ,కాజీపేట తహశీల్దార్లు రవీందర్ రెడ్డి,భావు సింగ్,సూపరింటెండెంట్లు జగత్ సింగ్,కిరణ్ కుమార్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి,కాజీపేట సర్కిల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,సుబేదారి పోలీస్ స్టేషన్ సిఐ రంజిత్ కుమార్,డిప్యూటీ తహసిల్దార్ శ్యాం కుమార్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నీట మునిగిన కాలనీలను పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్

**ప్రభుత్వ సహాయాన్ని అందించే దిశగా చర్యలు చేపడతాం**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

హనుమకొండ, వాయిస్ టుడే: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని గోపాలపూర్ చెరువు కోత కారణంగా వివేక్ నగర్, అమరావతి నగర్ తదితర కాలనీలు నీట మునిగిన నేపథ్యంలో గురువారం సాయంత్రం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నీటమునిగిన ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి తగిన ఆహారం,త్రాగునీరు అందజేయాలని హన్మకొండ కలెక్టర్ తో ఫోన్ లైన్ లో మాట్లాడి సహాయక చర్యలు అందించాలని, పలు శాఖల అధికారులతో ఎప్పటికీ అప్పుడు సహాయక చర్యలు చేపడుతూ పర్యవేక్షణలో ఉండాలని ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను ప్రభావంతో అకాల వర్షాల కారణంగా ప్రజల ఆస్తి నష్టం జరగడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించే దిశగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్,డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు,కాంగ్రెస్ నాయకులు కందుకూరి పూర్ణచందర్,అనిత,చింత రమేష్ తో పాటు డివిజన్ నాయకులు వివిధ కాలనీ వారు తదితరులు ఉన్నారు.

## మొంథా తుఫాన్ బాధితులకు క్రెడాయి అన్నదానం

**సహాయం అందించి సామాజిక బాధ్యతగా అండగా నిలిచాం**

**క్రెడాయ్ వరంగల్ సభ్యులు**



హనుమకొండ, వాయిస్ టుడే: మొంథా తుఫాన్ కారణంగా నిరాశ్రయులైన ప్రజలకు సాయంగా క్రెడాయి వరంగల్ వారు తమ సిఎస్ఆర్ (%జూ=%) నిధుల ద్వారా సుమారు 1,500 మందికి అన్నదానం మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. వడ్డేపల్లి 100ఫీట్ల రోడ్డు శ్యామల గార్డెన్స్ మరియు పోతన నగర్ ప్రాంతాల్లో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో కష్టాల్లో ఉన్న బాధితులకు ఈ సహాయం అందించడం ద్వారా క్రెడాయి వరంగల్ సభ్యులు తమ సామాజిక బాధ్యతగా అండగా నిలిచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నాయిని అమరేందర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ శాఖమూరి అమర్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు చైర్మన్ తిరుపతి రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ సత్యనారాయణ రెడ్డి ,ఉపాధ్యక్షుడు ఎల్. రజనీకాంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శులు కొండా రెడ్డి,నాగరాజు, వెంకట మల్లా రెడ్డి,కోశాధికారి వరుణ్ అగర్వాల్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.రాజ్‌కుమార్,%జుజ% సభ్యులు మనోహర్,బాబు రావు మరియు క్రెడాయ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ మళ్లీ మునిగిపోయింది

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం!**

**100 కోట్ల రూపాయల అండర్‌గ్రౌండ్ డ్రెయిన్ వృథా**

**వినయ్ భాస్కర్, కేటీఆర్ ల మోసం బహిర్గతం!"**

**సీఎం, మేయర్, అధికారుల నిర్లక్ష్యం స్పష్టమైంది..**

**హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి**



హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ మళ్లీ మునిగిపోయింది అవే కాలనీలు అవేవాడల మునిగిపోయాయి ఈ విధ్వంసానికి ప్రభుత్వమే సమాధానం చెప్పాలని హనుమకొండ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన అమరావతి నగర్, సప్తగిరి కాలనీ, టీజీఎన్ఓ కాలనీ, సమ్మయ్య నగర్, హంటర్ రోడ్, హనుమకొండ చౌరస్తా, అలంకార్ జంక్షన్ తదితర 100కు పైగా కాలనీలు మళ్లీ ఇప్పుడు వరద నీటిలో మునిగిపోయాయని తెలిపారు. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వము వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్లక్ష్యం అని మండిపడ్డారు ప్రజలు భవనాల పై అంతస్తుల్లో,టెర్రస్‌లపై సహాయం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. నీరు ఇళ్ల మొదటి అంతస్తు వరకు చేరిందన్నారు.

**వినయ్ భాస్కర్ మరియు కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడానికే ప్రాజెక్ట్..**

అమరావతి నగర్‌లో రూ.100 కోట్లు ఖర్చుతో చేసిన అండర్ డ్రెయిన్ టన్నెల్ పనికిరాలేదు ఇది పూర్తిగా వృథా అయిందని.. ఈ ప్రాజెక్ట్ కేవలం అప్పటి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మరియు కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడానికే చేయబడిందని విమర్శించారు. కేటీఆర్ స్వయంగా హామీ ఇచ్చి "హనుమకొండలో ఇక వరదలు రావు" అన్నారు కానీ ఆ హామీ కూడా వృథా అయిందని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ కేవలం ఓట్ల కోసమే తప్పుడు హామీలు ఇస్తున్నాయని ఆయన అన్నారు. హనుమకొండలో నిజమైన అభివృద్ధి సాధ్యమయ్యేది కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అమృత్ పథకం ద్వారానే అని పేర్కొన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఏం ఇవ్వబోతున్నారు?..**

ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి "ఇక రోడ్లపై నీరు కనిపించదు" అని చెప్పిన వీడియో ఇప్పుడు ప్రజల చేతా సోషల్ మీడియాలో ట్రోలింగ్ అవుతోందని సంతోష్ రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు అధికారంలో ఉన్నా హనుమకొండ%-%వరంగల్ అభివృద్ధి దిశగా ఒక్క అడుగు కూడా వేయలేదని, కేవలం హైదరాబాద్ మీదే దృష్టి పెట్టారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్‌కి వస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఏం ఇవ్వబోతున్నారు? కనీసం హనుమకొండ పునరుద్ధరణకు ఏదైనా ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. మేయర్, మున్సిపల్ అధికారులు స్టడీ టూర్లకు వెళ్ళి ప్రజల డబ్బు వృథా చేస్తున్నారు కానీ ఫలితం ఏమాత్రం లేదని అన్నారు. ప్రజలు చిన్నపిల్లలకు పాలు దొరకక,ఆహారం లేక ఇళ్ల పైకప్పులపై బతుకుతెరచుకుని ఉన్నారని తెలిపారు. ప్రతిసారి ఇదే ప్రాంతాలు వరదలో మునుగుతున్నా, ప్రభుత్వానికి ముందస్తు చర్యల ఆలోచనే లేదని మండిపడ్డారు. కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్లు కూడా పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ఇద్దరూ ప్రజలను మోసం చేశారని.. హనుమకొండ%-%వరంగల్ అభివృద్ధికి బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయం అని, ప్రజలకు నిజమైన ఆశ బీజేపీ ప్రభుత్వమే అని జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా నాయకుడు నాను నాయక్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంద్ర మధు,జిల్లా కార్యదర్శి కుతురు రాజు,జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొర్రె ఓం ప్రకాష్, మాజీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు రాజి రెడ్డి,అరణ్య రెడ్డి,విభాగ అధ్యక్షులు అదేపు రాజు,రేవంత్, జితేందర్,మూల రాము గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా సామాజిక వేత్త కేడల ప్రసాద్ నియామకం



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 30 : ఖిలా వరంగల్ రంగశాయి పేట కు చెందిన సామాజిక వేత్త కేడల ప్రసాద్ ను సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శి గా నియమిస్తూ ఆ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కేడలా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వంలో అవినీతి అక్రమాలను రూపు మాపడానికి సమాచార హక్కు చట్టం ప్రజలకు పట్టం గా పని చేస్తుందని, ఈ చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. (The Indian Trust Act 1882) ప్రధాన విధివిధానాల ఎజెండా ద్వారా సమాచార చట్టం పనిచేస్తుందని ప్రభుతరాజకీయ పార్టీలకు, ఎలాంటి ఇతర సంస్థలకు అనుబంధం,సంబంధం లేకుండా మానవ హక్కులను కాపాడడం, మానవ సంబంధాలు మెరుగు పరచడం, మానవత్వాన్ని పంచడం వంటి ఎజెండాతో ముందుకు పోవడం ఈ మా ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం అని ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ నియామకానికి సహకరించిన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి కి అలాగే జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ కి అయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ కు పలువురు మిత్రులు అభినందనలు తెలిపారు.

## నూతన ఎంపీడీవోను కలిసిన మాజీ సర్పంచ్ మాదాసు అనంత లక్ష్మీరవి



నర్సంపేట ( వాయిస్ టుడే) అక్టోబర్ 30 : వరంగల్ జిల్లా నెక్కొండ మండల నూతన ఎంపీడీఓగా బాధ్యతలను చేపట్టిన యాసం లావణ్య ను నెక్కొండ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మాదాసు అనంత లక్ష్మి రవి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి,తమ అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత 20 నెలలుగా గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణాతీతంగ ఉన్నాయనీ, పారిశుధ్య, నిర్వహణలో సిబ్బందికి కనీస వేతనాలు సరిగా అందటం లేదని, కనీసం ట్రాక్టర్లకు డిజిల్ లేక గ్రామంలో తిరగలేక ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి ఉందని వివరించారు. యం పి డి ఓ రాకతోనైనా మండలంలో కొంతైనా పారిశుద్ధ పనులు, గ్రామపంచాయతీ ఆర్థిక వ్యవస్థను మెరుగుపడుతుందని తెలిపారు. అయన తో పాటు మాజీ సర్పంచ్ మండల కార్యదర్శి, సింగారపు గీతా బాస్కర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దొమ్మటి పురుషోత్తం, గొట్లకొండ మాలోతు వెంకన్న, అడ్వకేట్ మాలోతు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బానోతు నరేష్, మాలోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## సేవాతరుణి ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

తొర్రూరు, అక్టోబర్ 30 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో సేవా తరుణి జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వారి ఆర్థిక సహకారంతో మండల కేంద్రంలో ఉన్న స్నేహ నివాస్ ఆశ్రమంలో విద్యార్థులకు రూ.10 వేల విలువ గల సబ్బులు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిలు, జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిస్టిక్ జిఎల్ టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరి శారద,రీజియన్ చైర్ పర్సన్ లయన్ దామెర సరేష్ లు మాట్లాడుతూ క్లబ్ లోని సభ్యులు ప్రతి ఒక్కరు వారి పుట్టినరోజున సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని,సేవా తరుణి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ట్రెజరర్ లయన్ వేముల మంజుల, లయన్ ఉమా రెడ్డి, లయన్ సబిత, సిస్టర్ పవిత్ర తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షం.. నీట మునిగిన పంటలు

తొర్రూరు, అక్టోబర్ 30 వాయిస్ టుడే : ముంతా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు రైతులను నిలువునా ముంచింది. భారీ వర్షం కారణంగా కోత దశలో ఉన్న వరి పొలాలు నీట మునిగాయి. మండలంలోని పెద్ద మంగ్య తండా శివారులో 50 ఎకరాల్లో రైతులకు నష్టం వాటిల్లింది.ఆరుగాలం కష్టించి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలు చేతి కందే సమయంలో ప్రకృతి ఆగ్రహానికి గురై నీటి పాలయ్యాయి. మండలంలో భారీ వర్షం పడగా,ఈ వర్షానికి కోతకొచ్చిన వరి పంట నేలమట్టమైంది.వరి వెన్నులు నీటి పాలయ్యాయి.కల్లాల్లో ఉన్న ధాన్యం మొత్తం నీటిపాలుకాగా అపార నష్టం వాటిల్లింది.కోతకు వచ్చిన వరిని మిషన్ల సాయంతో కోసే సమయంలో వరుణుడి రూపంలో నష్టం వాటిల్లింది.పలువురు రైతులు వరి కోతలు పూర్తి చేసి కల్లాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది.చేతికి వచ్చే సమయంలో పంట నీళ్లపాలు కావడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట ప్రకృతి వైపరీతం కారణంగా నీటిపాలుకాగా, రైతులకు కోలుకోలేని విధం గా నష్టాన్ని కలిగించింది.పెద్ద మంగ్యా తండా రైతులు నీట మునిగిన వరి వరి పొలాలను చూపిస్తూ కన్నీరు మున్నీరయ్యారు.వరి పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ జాటోతు శారద రమేష్ డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన వారిలో పెద్ద మంగ్యా తండా రైతులు జాటోతు మోహన్, నారాయణ, దాసు భాస్కర్ గోపి, రాములు, జాటోత్ రమేష్, రాంజీ, కిషన్, జాటోత్ శ్రీకాంత్, రాజేష్, రవి, తుకారాం, విజయ్, దేవా, లక్పతి , రవి, సజ్జన్, సమ్మయ్య, నిమ్మ, సామ్య, ఈశ్వర్, వెంకన్న తదితరులు ఉన్నారు.

# బారి వర్షాలతో మొలకలెత్తిన వడ్లు నిమ్మకు నీరు ఎత్తినట్టు పట్టించుకోని ప్రభుత్వం



## మొంథా తుఫాన్ బాధితులకు క్రెడాయి అన్నదానం

**సహాయం అందించి సామాజిక బాధ్యతగా అండగా నిలిచాం**

**క్రెడాయ్ వరంగల్ సభ్యులు**

హనుమకొండ, వాయిస్ టుడే: మొంథా తుఫాన్ కారణంగా నిరాశ్రయులైన ప్రజలకు సాయంగా క్రెడాయి వరంగల్ వారు తమ సిఎస్ఆర్ (CSR) నిధుల ద్వారా సుమారు 1,500 మందికి అన్నదానం మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. వడ్డేపల్లి 100ఫీట్ల రోడ్డు శ్యామల గార్డెన్స్ మరియు పోతన నగర్ ప్రాంతాల్లో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. తుఫాన్ ప్రభావంతో కష్టాల్లో ఉన్న బాధితులకు ఈ సహాయం అందించడం ద్వారా క్రెడాయి వరంగల్ సభ్యులు తమ సామాజిక బాధ్యతగా అండగా నిలిచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నాయిని అమరేందర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ శాఖమూరి అమర్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు చైర్మన్ తిరుపతి రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ సత్యనారాయణ రెడ్డి ,ఉపాధ్యక్షుడు ఎల్. రజనీకాంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శులు కొండా రెడ్డి,నాగరాజు, వెంకట మల్లా రెడ్డి,కోశాధికారి వరుణ్ అగర్వాల్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.రాజ్‌కుమార్, EC సభ్యులు మనోహర్,బాబు రావు మరియు క్రెడాయ్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతన్న బతుకులను ఆగం చేసిన మొంథా తుఫాన్

**పంటలు నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**బిజెపి మండల అధ్యక్షుడు కంచనాల శ్రీనివాస్**



సైదాపూర్ (వాయిస్ టుడే): సైదాపూర్ బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ చినుకు పడితే సైదాపూర్ మండల ప్రజలు జల దిగ్బంధంతో రాకపోకలు బంద్ అవుతున్న విషయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ శాశ్విత పరిష్కారం చేయాలని మండల వ్యాప్తంగా మంథా తుఫాను బీభత్సంతో చేతికి అందిన పంటలు వరి పత్తి మొక్కజొన్న నీటి మునిగి వేల ఎకరాల్లో నష్టపోయిన రైతులను పంట నష్టపరిహారం ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షాలు కురిసిన ప్రతిసారి మండలంలోని గ్రామాలలో ఎత్తైన వంతెనలు లేని నీటి ప్రవాహంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి దీనిపై రాష్ట్ర రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని ఎత్తైన బ్రిడ్జిలో నిర్మించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పొన్నం, కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్,అక్టోబర్ 30 (వాయిస్ టుడే):హుస్నాబాద్ నియోజకవర్గం చిగురు మామిడి మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్అధికారులతో కలిసి పరిశీలించారు.చిగురు మామిడి నుండి వస్తున్న వరద ప్రభావంతో సీతారాంపూర్ చౌరస్తా నుండి గ్రామం లోపల వరకు దెబ్బతిన్న రోడ్డు, కూలిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరద ప్రభావంతో వరి పొలాల్లోకి పూర్తిక ఇసుక మేటలు వేయడంతో రైతులు నష్టపోయారని,నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఇందుర్తి కోహెడ మధ్య లోలెవెల్ బ్రిడ్జిపై నుండి వరద వెళ్తుండటంతో దానిని పరిశీలించారు.ఇందుర్తిలో లెవెల్ బ్రిడ్జిలో పై నుండి వరద ఉధృతంగా ప్రవహిస్తుంది.ఇది ఈ సంవత్సరంలో మూడు సార్లు ఇలా పై నుండి వరద పోతుంది.ఇందుర్తి నుండి కోహెడ వెళ్ళే ఈరోడ్డు లో బ్రిడ్జి పై నుండి వరద వెళ్ళడం వల్ల రాకపోకలు ఇబ్బందులు కలుగుతున్నాయి ఇందుర్తి కోహెడ మధ్య హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేస్తాం అన్నారు. ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చినప్పుడు ఈ బ్రిడ్జిపై రిప్రజెంటేషన్ ఇస్తాం.ఇది కరీంనగర్ జిల్లా సిద్దిపేట జిల్లా మధ్య ఉన్న లింక్ రోడ్డు.వరదలకు కొట్టుకుపోయిన రోడ్లు,నష్టపోయిన పంటలను మొత్తం రికార్డ్ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. కరీంనగర్ జిల్లాకి సంబంధించి రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వకడే, సీపీ గౌస్ ఆలం ,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## హెల్త్ సూపర్ వైజర్‌కి ఘనంగా వీడ్కోలు సమావేశం

జమ్మికుంట అక్టోబర్ 30 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్ వైజర్ గా తమ విధులు నిర్వతించిన బంద్రపల్లి కుసుమ కుమారి పదవి విరమణ సందర్భంగా గురువారం రోజు వినాయక ఫంక్షన్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, ఏం ఎల్ హెచ్ పి డాక్టర్స్ మరియు వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. 35 సంవత్సరాలు వైద్య ఆరోగ్య శాఖలో వివిధ జిల్లాలలోని ఆరోగ్య కేంద్రాలలో ఆమె అందించిన వైద్య సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ వడ్ల కొనుగోలు సెంటర్ పరిశీలించిన**

**చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 30: ప్రభుత్వం భారీ వర్షాల వల్ల మొలకెత్తిన వడ్లను సైతం కొని రైతులను ఆదుకోవాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ప్రభుత్వాన్ని కోరారు.మండలం లో తడగొండలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సుంకే రవిశంకర్ మాట్లాడుతూ అకాల భారీ వర్షాలతో ఒకవైపు చేతికొచ్చిన పంటలు నేలకొరిగి నాశనమై రైతన్నలు తల్లడిల్లుతుంటే మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల కల్లాల్లో ఉన్న ధాన్యం వర్షం పాలై కన్నీళ్లు పెడుతుంటే కాంగ్రెస్ మంత్రులు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా ఉన్నారని కనికరం లేని కాంగ్రెస్ మంత్రులు ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి మానుకొని వడ్లు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ కొండయ్య మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య మాజీ రైతు సామాన్య సమితి అధ్యక్షుడు కొనుకటి లచ్చిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి కవ్వంపెల్లి రాములు మాజీ సర్పంచులు చిందం రమేష్ ,మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్ ,బి ఆర్ ఎస్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ,భీమనాథుని రమేష్ , కమల్ గౌడ్ ,సంజీవ్ ,కన్నం సాగర్,నల్లగొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటలకు సహాయం చేయాలని మంత్రికి వినతి

కరీంనగర్,అక్టోబర్ 30 (వాయిస్ టుడే): మొంథా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా,సిద్దిపేట జిల్లా, హనుమకొండ జిల్లాలో భారీగా పంట నష్టం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకెళ్లారు.వెంటనే అధికారులతో నష్టాన్ని అంచనావేసి రైతులకు సహకారం అందేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని మంత్రికి మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినతి పత్రం సమర్పించారు.రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లాలో భారీగా పంట నష్టం జరిగిందని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిందనీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలపై ఆయా జిల్లాల కలెక్టర్ లు పమేలా సత్పతి, హైమవతి, స్నేహ శబరిష్ లతో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు.కరీంనగర్,సిద్దిపేట,హనుమకొండ జిల్లాలో భారీ వర్షాలు, దెబ్బతిన్న పంటలపై మంత్రులు ఆరా తీశారు.భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**– ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు**



జమ్మికుంట అక్టోబర్ 30 (వాయిస్ టుడే): రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలో పంటలు నీట మునిగి అనేకమంది రైతులు తీవ్రంగా నష్ట పోయారని, వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు కోరారు. వరి,పత్తి,మొక్కజొన్న పంటలకు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి వర్షాలు పడడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లను ఓపెన్ చేసి చేతులు దులుపుకుందని సంపత్ రావు దుయ్యబట్టాడు. రైతులకు కావలసిన కనీస సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు సమయంలో వర్షాలు పడి ధ్యానం మొత్తం తడిసి రైతులు త్రీవ్రంగ నష్టపోయారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి కొనుగోలు సెంటర్లకు వరి ధాన్యం తెచ్చిన రైతులకు సరిపడా టార్పాలిన్ లు ఇవ్వవలసి వుండేదని, కానీ ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యమంత్రికి జూబ్లీహిల్స్ ఎన్నికలపైన ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేకపోవడం బాధాకరమని చురకంటించారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలతో రాష్ట్రంలోని రైతులు నష్టపోయి తీవ్ర ఆందోళన చెందుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నదని, రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని సంపత్ రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే పంట నష్టం పై వ్యవసాయ అధికారులతో సర్వే చేపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. లేనట్లయితే రైతాంగానికి అండగా బిజెపి ఉద్యమిస్తుందని సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతాల శ్రీనివాస్

**– గత అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానం రీకాల్**



హుజురాబాద్ అక్టోబర్ 30 (వాయిస్ టుడే) : హుజూరాబాద్ బార్ అససియేషన్ కు చెందిన సుమారు 30 మంది సీనియర్, జూనియర్ న్యాయవాదులు ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రమేష్ అధ్యక్షతన అత్యవసర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అందరు న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్ న్యాయవాదుల సంక్షేమానికి విరుద్ధంగా, న్యాయవాదులను కించపరుస్తూ, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లను అవమానపరుస్తూ, అడ్వకేట్లు సంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, ఒంటెద్దు పోకడలతో న్యాయవాదులకు అన్యాయం చేస్తున్నందున అందరూ న్యాయవాదులు ఏకపక్షంగా అతన్ని అధ్యక్ష పదవి నుండి రీకాల్ చేస్తూ అతన్ని పదవి నుండి తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు. అతని స్థానంలో ఉపాధ్యక్ష పదవిలో ఉన్న నూతల శ్రీనివాసును కొత్త అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్ నూతల శ్రీనివాస్ కు మాజీ బార్ ప్రెసిడెంట్ అందే వెంకటేశ్వరరావు, బండి కళాధర్, జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల రమేష్, మాజీ జనరల్ సెక్రెటరీ కడార్ల సాంబమూర్తి, ఏబూసి లింగారెడ్డి, కనకం తిరుపతి, ములుగు కొండయ్య, బత్తుల తిరుపతి, కన్నెబోయిన అశోక్, ములుగు సదయ్య, పొట్లపల్లి శ్రీధర్ బాబు తదితరులు అభినందనలు తెలిపారు. కాగా వీరు న్యాయమూర్తులను కలిసి ఈ ఏకగ్రీవ తీర్మాణ ప్రతులను, నూతన అధ్యక్షుడినీ ఎన్నుకున్న దాని గురించి వివరించినట్లు తెలిపారు.



## చేతికొచ్చే దశలో చెడగొట్టిన వాన.. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లు...

సైదాపూర్ (వాయిస్ టుడే):నిన్న కురిసినభారీ వర్షానికి సైదాపూర్ మండల కేంద్రంలో బుధవారం భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లో రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం తడిసి ముద్దయ్యింది. చేతికి వచ్చిన పంట అకాల వర్షానికి తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సైదాపూర్, చిగురుమామిడి మండలాలతోపాటు హుజురాబాద్ మండల కేంద్రంలోని సైదాపూర్ ఓ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు నానా అవస్థలు పడ్డారు. ధాన్యాన్ని కుప్పలుగా పేరుస్తూ టార్పాలిన్ కవర్లు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేశారు. అయినా వరద ఉధృతంగా ప్రవహించడంతో వడ్లు వరదలో కొట్టుకపోవటం జరిగింది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలనిమరో రెండురోజుల్లో ఆరబెట్టుకున్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించాలనుకునే క్రమంలో అకాల వర్షం తమకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని 60 మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. దండవేణి వేణు, గుళ్ళ అజయ్, సారయ్య, కుమార్, రాజు ,బోల్ల మహేందర్ ఆరబోసుకున్న వడ్లు పూర్తిగా నీటిలో కొట్టుక పొయ్యాయి గ్రామాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యింది.ప్రభుత్వం ఎలాంటి షరతులు విధించకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో 'చిల్డ్రన్ పార్క్', జిమ్ ప్రారంభించిన కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం, 72 యూనిట్ల రక్తం సేకరణ**

జమ్మికుంట అక్టోబర్ 30 (వాయిస్ టుడే): కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం గురువారం రోజు జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ మరియు స్టేషన్ సిబ్బంది కోసం జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, చిన్నారుల మానసిక ఉల్లాసం, పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వం కోసం ఈ సౌకర్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.



పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని హుజురాబాద్ డివిజన్‌లో ఏసిపి మాధవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సీపీ గౌష్ ఆలం అభినందించారు. ఈ శిబిరంలో సిబ్బంది మరియు ప్రజల సహకారంతో మొత్తం 72 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు సీపీ తెలిపారు. సేకరించిన రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.అనంతరం సీపీ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రక్తదాన శిబిరం విజయవంతం చేసినందుకు, అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణలో చిల్డ్రన్ పార్క్ మరియు జిమ్ ఏర్పాటుకు విశేష కృషి చేసినందుకు ఏసిపి మాధవి మరియు జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణతో పాటు వారి సిబ్బందిని సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

# జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రానికి సహకారం అందించాలి





## ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటాం రైతులను ఆదుకుంటాం మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 31 హుస్నాబాద్ ప్రతినిధిః సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తడిసిన ధాన్యాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు గత 40 ఏళ్లలో ఎప్పుడు ఇలాంటి వర్షాన్ని చూడలేదని ఒక్కరోజు తలరాతనే మార్చేసింది అని రైతులెవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని వెంటనే తడిసిన ధాన్యాలు కొనుగోలు చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు అంతేకాకుండా భారీ వర్షాలకు మార్కెట్ యార్డు లో ధాన్యం కొట్టుకుపోవడంతో రైతుల ఆవేదన చెందారు..

పై నుండి వచ్చిన వరద తో నీటిలో మునిగిన మార్కెట్ యార్డు లో ఉన్న వరి ధాన్యం ను పరిశీలించారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం మార్కెట్ లో ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు..

వర్షానికి మార్కెట్లో ఉన్న తన ధాన్యం పూర్తిగా కొట్టుకుపోయిందని కన్నీటి పర్యంతమైన రైతు వీరవ్వ కు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు అందించారు..

ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.. మార్కెట్ యార్డు లో ఉన్న మొక్కజొన్న పూర్తిగా కొనుగోలు చేయాలని మార్క్ ఫేడ్ అధికారులతో మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తుఫాన్ కారణంగా ఊహించినంత ఎప్పుడూ ఎరగని విధంగా మూడు జిల్లాల పరిధిలో ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గంలో కురిసింది. వందలాది మెట్రిక్ టన్నుల ధాన్యం కొట్టుకుపోగా..వేలాది మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిపోయింది.

హుస్నాబాద్ నియోజకవర్గంలో దెబ్బతిన్న పంట నష్టంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయాం. రేపు ముఖ్యమంత్రి హుస్నాబాద్ పరిధిలో ఏరియల్ సర్వే నిర్వహిస్తారు. ఇక్కడికి కూడా రావాలని చెప్పాం..

అధికారులు రైతుల మొత్తం నష్టాన్ని రికార్డ్ చేయాలని ఆదేశాలు జారీ చేశాం.. ముగ్గురు గల్లంతు అయి మృత్యువాత పడ్డారు.. వారి డెడ్ బాడీలు దొరకాల్సి ఉంది..మా అధికార యంత్రాంగం శ్రమిస్తోంది..

NDRF, SDRF బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటాయి.. పంట నష్టం.. ప్రాణ నష్టం..పశు నష్టం జరిగింది..ఇది పెను విపత్తు ఇది విపత్తు దీనిని జాతీయ విపత్తుగా గుర్తించాలి.. రాష్ట్రానికి కేంద్రం సహకారం చేయాలి..

### గత 40 ఏళ్లలో ఇలాంటి వర్షం ఎప్పుడూ పడలేదు..

జాతీయ విపత్తు కింద తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలి.. వ్యవసాయ,రెవెన్యూ, పోలీస్ , అన్ని శాఖలు సమన్వయం చేసుకొని పని చేస్తున్నాయి. రోడ్లు తెగిపోయాయి..కల్వర్టు లు కూలిపోయాయి..భారీ నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తరుపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం.. ఈ ప్రాంత రైతాంగానికి జరిగిన నష్టాన్ని విడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి కి వివరించా.. మొక్కజొన్న 18 క్వింటాలుకు పరిమితం అయితే 28 క్వింటాలుకు తీసుకోవాలనీ మాట్లాడం.. అధికారులు ,మా నాయకత్వం అండగా ఉంటుంది..

ఇది ప్రకృతి వైపరీత్యం.. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.. ఇకపై అధికారులను అప్రమత్తం చేస్తానని ఎలాంటి విపత్తు వచ్చిన దీటుగా ఎదుర్కొనేలా అధికారులు రక్షణ చర్యలు చేపడతారని అంతే కాకుండా నేను కూడా ఇక్కడే సమయం కేటాయించి పరిస్థితులనుచక్కబెడతానని సందర్భంగా తెలియజేశారు రైతుల యొక్క ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతిసింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిత్తారి పద్మ. చిత్తారి రవీందర్ మార్కెట్ డైరెక్టర్లు మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణస్వామి యూత్ కాంగ్రెస్ నాయకుడు చెన్నివేని విద్యాసాగర్ యాదవ్ మరియు ఆర్డీవో రామ్మూర్తి ఏసిపి సదానందం మరియు అధికారులు రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామం చుట్టూ పొంగిపొర్లుతున్న వాగులు దిగ్బంధనంలో మల్లంపల్లి గ్రామం

### అత్యవసర పరిస్థితులలో రాకపోకలకు అంతరాయం కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 31 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ అక్కన్న పేట మండలంలో మల్లంపల్లి గ్రామం చుట్టూ వాగులు పొంగిపొర్లుతుండడంతో గ్రామం అష్టదిగ్బంధనంలో ఉంది కనీసం అత్యవసర పరిస్థితిలో రాకపోకల కూడా అంబులెన్స్ కూడా రాని పరిస్థితి ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే అంబులెన్స్ వస్తామంటే నాలుగు దిక్కుల ఎటు వెళ్లలేని పరిస్థితి మల్లంపల్లి గ్రామంలో నెలకొంది అయితే మల్లంపల్లి గ్రామం చుట్టుపక్కల నలుదిక్కుల మల్లంపల్లి మీదుగా కొత్త కొండకు వెళ్లే రహదారిలో దారునూతి వాగు మరియు చౌటపల్లి మల్లంపల్లి గ్రామాలను కలిపి పర్రగడ్డ వాగు మరియు మల్లంపల్లి వివిధ తండాలను కలిపే ఎల్లమ్మ వాగు మల్లంపల్లి మోత్కులపల్లి గ్రామాన్ని కలిపే పల్లె వాగు నాలుగు దిక్కుల ఎటు వెళ్లాలన్న కనీసం బయటకు వెళ్లలేని పరిస్థితి మల్లంపల్లి గ్రామ ప్రజలది రాత్రి సమయంలో అనారోగ్య సమస్య వస్తే బయటికి వెళ్లలేనిపరిస్థితిలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీస్తున్నారు నిన్న కురిసిన అకాల వర్షానికి వాగులు పొంగడంతో మల్లంపల్లి గ్రామం ఎటు వెళ్లలేక ఊరిలోనే చిక్కుకుపోయారు ఏ చిన్న పనికి వెళ్లాలన్నా నాలుగు దిక్కుల ఎటు వెళ్లలేని పరిస్థితి ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మా పరిస్థితి మాత్రం మారడం లేదు అని మల్లంపల్లి గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు గత ప్రభుత్వాలు బ్రిడ్జిలు కట్టిస్తామని మాట ఇచ్చి కట్టించలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక బ్రిడ్జి కట్టిస్తామని ప్రారంభోత్సవం చేసినా కూడా ఇంకా పనులు మొదలు కానీ పరిస్థితి నెలకొంది ఇకనైనా అధికారులు మరియు రాజకీయ నాయకులు స్పందించి చిన్నపాటి వర్షానికి మునిగిపోయి మా గ్రామానికి బ్రిడ్జిలు వంతెనలు నిర్మించి మా గ్రామాన్ని మా రైతులను దృష్టిలో పెట్టుకొని మాతో పాటు మా చుట్టుపక్కల అనుబంధ గ్రామాల మధ్య నెలకొన్న రహదారి రాకపోకల సమస్యలను పరిష్కారం దిశగా ఆలోచించాలని మల్లంపల్లి గ్రామస్తులు విన్నవిస్తున్నారు.



## గన్నవరం నారాయణ స్కూల్‌లో విద్యార్థుల లెడ్ కాన్ఫరెన్స్

కృష్ణా జిల్లా ప్రతినిధి-గన్నవరం: గన్నవరం విద్యానగర్ లో నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఒకటవ తరగతి మరియు రెండవ తరగతి విద్యార్థులు "స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్"అనగా విద్యార్థుల నేతృత్వంలో జరిగే సమావేశం జరిగింది. ఇందులో మొదటి సెం లో జరిగినటువంటి పాఠ్యాంశాలను విద్యార్థులు చక్కగా నేర్చుకొని తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు తమ అభ్యాసనాన్ని మరియు పురోగతిని వివరించారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రజెంటేషన్ స్కిల్స్ , నాయకత్వ లక్షణాలు విద్యార్థులకు చిన్నతనం నుండే అలవడటం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తాము పాఠశాలలో ఏమి నేర్చుకున్నారో అవి చార్ట్ వర్క్ ద్వారా ప్రాజెక్ట్ వర్క్ ల ద్వారా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు తెలియజేసారు.



## సిరిసిల్ల చిన్న బోనాల వద్ద కొనుగోలు కేంద్రంలో బిజెపి నాయకులు పరిశీలన

**రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలి.**

**వర్షాల ప్రభావంతో తడిసి ముద్దయిన ధాన్యంబీ సిరిసిల్ల**

**రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**బిజెపి టౌన్ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్**

వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 30: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చిన్న బోనాల లో నిన్న కురిసిన వర్షాల కారణం గా ధాన్యం తడిసి, రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం చిన్న బోనాల వద్ద కొనుగోలు కేంద్రం వద్ద పరిస్థితిని పరిశీలించారు. సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ ,రైతు పంట తడిసి నష్టపోతున్నా, ప్రభుత్వం మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. వెంటనే నష్టపోయిన రైతులకు సరైన నష్టపరిహారం ప్రకటించి, పాడైపోయిన ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించాలి. అని అన్నారు.అలాగే ఆయన తీవ్రంగా విమర్శిస్తూ రైతుల కన్నీళ్లు తుడవడంలో విఫలమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది. అధికారంలో కి వచ్చినప్పటి నుంచి రైతు కష్టాలపై ఒక్క చర్య కూడా తీసుకోలేదు. ఫొటోలు, ప్రకటనలతో కాకుండా రైతు పంటను కాపాడటమే నిజమైన పాలన.అని హెచ్చరించారు.భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ రైతు పక్షానే ఉంటుంది. రైతు న్యాయం కోసం, పంట రక్షణ కోసం అవసరమైతే వీధుల్లోకి వచ్చి పోరాటం చేస్తాం.అని దుమాల శ్రీకాంత్ అన్నారు.త్వరగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వాహనాలు హమాలీ గోనె సంచుల వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాల్సింది గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు కంబోజు శ్రీధర్, నరసయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సుంకరి బాలకిషన్, అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, దూడం సురేష్, కార్యదర్శి శివరాం వినయ్ దేవరాజు, ఇంజపురం మురళి, గాలి శ్రీనివాస్, వద్నాల శేఖర్ బాబు, రామారావు, వెంకట్రావు, స్థానిక బిజెపి కార్యకర్తలు, స్థానిక రైతులు, పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

### వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులు వారికి ప్రభుత్వ విప్ వివరించారు



వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 30: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కలికోట సూరమ్మ రిజర్వాయర్ కుడి ఎడమ కాలువ నిర్మాణ భూ సేకరణ 35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలపగ నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న ముంబై హైకోర్టు న్యాయమూర్తి



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 30 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి వారిని బాంబే హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందేశ్ ఎస్ దేశ్ పాండే కుటుంబ సమేతంగా గురువారం దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు, ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం అందజేసి, స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదంను అందజేశారు.

## స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయమంటే అక్రమ అరెస్టులా...?


### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్



వేములపల్లి అక్టోబర్ 30(వాయిస్ టుడే): వేములపల్లిబీ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల రాష్ట్ర వ్యాప్తంగా కళాశాల బంద్ కు పిలుపునివ్వడం జరిగినది ప్రజాస్వామ్య పాలనలో పోలీసుల రాజ్యంమా ప్రభుత్వ భిక్ష కాదు విద్యార్థుల హక్కు కోసం తెలంగాణ రాష్ట్రంలో బకాయిలో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని విద్యాసంస్థలు బంద్ నిర్వహిస్తుండగా వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్ ను తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేసి బంద్ చేయకుండా పోలీస్ స్టేషన్ కు తరలించడం దుర్మార్గమన్నారు మార్పు రావాలి కాంగ్రెస్ రావాలని నినాదంతో వచ్చింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానీ విద్యార్థుల సమస్యల పరిష్కారంలో మార్పు రాలేన్నారు తక్షణమే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## మోత్కులపల్లి పల్లె వాగులు దంపతులకు గల్లంతు

### గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు



హుస్నాబాద్, అక్టోబర్ 31: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మోత్కుల పల్లె వాగు దాటుతుండగా బైక్ పై వెళ్తున్న ఇద్దరు భార్యాభర్తలు గల్లంతు, ప్రణయ్, కల్పన ఇద్దరు కలిసి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం నుండి అత్తగారి ఇల్లు అయినా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట కు వస్తుండగా మల్లారం దగ్గర రోడ్డు కట్ కావడంతో వేరే దారి గుండా మోత్కుల పల్లి వైపు నుండి వెళ్తుండగా నిన్న రాత్రి మోత్కులపల్లి వాగులో కొట్టుకపోయారు. ఉదయాన్నే వ్యవసాయ పొలం వద్దకు వెళ్లినవారు చెరువు సమీపంలో బండి కనబడడంతో బండి నెంబర్ను ద్వారా ఎవరిని తెలుసుకోగా, బండి నెంబర్ ఆధారంగా భార్యాభర్తలు ఆచూకీ తెలిసింది. గల్లంతయిన వారికోసం వాగు సమీపంలో చెరువులో గాలిస్తున్నారు.



## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" పోస్టర్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

### పెద్ద సంఖ్యలో యువత, ప్రజలు, క్రీడకారులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలిబీ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 30: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం తో పాటుగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించే రన్ ఫర్ యూనిటి కార్యక్రమనికి సంబంధించిన పోస్టర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ. భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రేపు ఉదయం 07:00 గంటలకు జిల్లాలో కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు మరియు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో భాగంగా రన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే, ఈ రన్ లో ప్రజలు విద్యార్థులు,యువత క్రీడాకారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఐక్యత,జాతీయ సమైక్యత స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు.

# హుస్నాబాద్‌లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం వల్లే రోడ్డుపైకి నీళ్లు, వ్యాపారులకు నష్టం

**వడ్లు కోనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ కోనుగోలు కేంద్రం వద్ద రైతులతో బీజేపీ నాయకులు నిరసన**

**మొంథా తుపాన్ వల్ల నష్టపోయిన రైతులను, వ్యాపారులను పరామర్శించిన - బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు**



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 31 హుస్నాబాద్ పద్మకి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు మొంథా తుపాన్ వల్ల హుస్నాబాద్ పట్టణంలో అత్యధికంగా 30 సె.మీల వర్షం కురవడంతో పట్టణంలోని ప్రధాన రహదారి, దుకాణాలు, పంట పోలాలు నీటి మునిగి రైతులు, వ్యాపారస్తులు నష్టపోయారని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు అరెపల్లెలోని రైతుల పంట పోలాలను పరిశీలించి, అనంతరం అరెపల్లె కోనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులను పరామర్శించి, కోనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, రైతులతో కలిసి, బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న దుకాణాలు, బస్టాండ్, పలువురిని తుఫాన్ వల్ల ఇబ్బందులకు గురైయిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ మొంథా తుపాన్ వల్ల హుస్నాబాద్ పట్టణంలోని అరెపల్లెలో చాలా మంది రైతుల పంటలు నేలవాలి,పోలాల్లో మట్టి పెరుకుపోయి, నీళ్లు నిండి, వరి పంట పూర్తిగా మునిగిందని, దీంతో వడ్లు మొలకెత్తి, రైతులు నష్టపోతున్నారని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 10-15 రోజుల నుంచి రైతులు కేంద్రం వద్ద పడిగాపులు కాస్తున్నారని, కాంట వేయకుండా, అసలు విపణి అధికారులు కోనుగోలు కేంద్రం వైపు కూడా వస్తాలేరని రైతుల ఆందోళనకు గురవుతున్నారన్నారు. కొందరి రైతుల వడ్లు మొలకెత్తడంతో, రైతులు ఆందోళన పడుతున్నారని తెలిపారు. తాలు, తేమ, తరుగు పేరుతో రైతులను అధికారులు అరిగోస పేడుతన్నారన్నారు. కోనుగోలు కేంద్రాల ధ్యానం కోనుగోలు వేగం పెంచకపోవడంతో అనేక మంది రైతులు బిక్కుబిక్కుమనుకుంటూ ఉంటున్నారని, ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.


పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం వల్ల భారీ వర్షాలు కురిస్తున్నప్పడల్లా ప్రధాన రహదారిపై ఉన్న దుకాణాలు, వ్యాపారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ, లక్షలు నష్టపోతున్నారని, ఈ సమస్యకి శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని డిమాండ్ చేశారు. పట్టణంలోని పూజ సెంటర్ యాజమాని 1 లక్ష రూపాయల నష్టం, బట్టల షాప్ యాజమాని 1 లక్ష రూపాయల వరకు నష్టపోయారని, వారికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. హైవే నిర్మాణంలో వర్షాలకు రోడ్డుపై నీళ్లు నిలిచినప్పుడు, ఆ నీళ్లు ఆగకుండా, హైవేకు సంబంధించి, కాలువల నిర్మాణం చేపట్టారు. కానీ ప్రధాన రహదారి కాలువ పక్కన్న మునిసిపల్ కు సంబంధించి, డ్రైనేజీ వాటర్ పోవడానికి ఇంకో కాలువ నిర్మాణం చేయాల్సి ఉండే, హైవే నిర్మాణం జరిగినప్పుడు గత పాలకవర్గంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ వ్యాపారస్తులను తప్పుదోవ పట్టించి, ఓట్ల కోసం రాజకీయం చేశారని,ఇంకో కాలువ రాదు, ఇదే ఫైనల్ అని చెప్పడంతో వ్యాపారస్తులు వారి దుకాణాలు ముందు సెట్ బాక్ వదిలి, నిర్మాణాలు చేపట్టారు దీంతో వర్షం వచ్చినప్పుడల్లా రోడ్లు, దుకాణాలు నీళ్ళల్లో మునిగి, జలదిగ్బంధమౌతుందని, దీనికీ ప్రధాన కారణం గత ప్రభుత్వం తప్పిందమని విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వరద నీరుకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బస్టాండ్ ఆధునీకీకరణ పనులకు రూ. 2 కోట్లతో పనులు చేస్తే, బస్టాండ్ కు వరద నీరు పోవడానికి, ప్రత్యామ్నాయ మార్గాలను, కాలువలను నిర్మించుకోవడంతో భారీ వర్షాలకు, చిన్నపాటి వర్షాలకు సైతం బస్టాండ్ నీటి మునిగి, ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే బస్టాండ్ నీళ్ళు పోవడానికి కాలువలు నిర్మించాలని, సదరు కాంట్రాక్టర్ పై కఠిన చర్యలకు ఆదేశించాలని పొన్నం ప్రభాకర్ను కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, రమణ, రిషి, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ క్రొవ్వొత్తుల ర్యాలీ

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 30బీ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాల్లో భాగంగా వారిని స్మరిస్తూ జిల్లా కేంద్రంలో గురువారం నేతన్న చౌరస్తా నుండి అంబేద్కర్ మీదుగా గాంధీ చౌరస్తా వరకు క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాంగం నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని, వారి త్యాగాల ఫలితమే నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ వారోత్సవలు నిర్వహిస్తున్నమని అందులో భాగంగా ఈ సంవత్సరం వారిని స్మరిస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, సైకిల్ ర్యాలీ, 2కె రన్, వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, మధుకర్, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ ప్రాజెక్టుకు భారీగా కొనసాగుతున్న వరద ఉధృతి

**ప్రాజెక్టు14 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**

**ఇన్ ఫ్లో,146,854,క్యూసెక్కులు,**

**590 అడుగులుగా జలాశయం నీటిమట్టం**

నాగార్జునసాగర్ అక్టోబర్ 30 వాయిస్ టుడే ప్రతినిధిబీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా వరద ఉధృతి కొనసాగుతుంది,గురువారం సాయంత్రానికి శ్రీశైలం నుంచి సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,146,854, క్యూసెక్కులు,నీరు కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు 14 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి 113,400,క్యూసెక్కుల నీటిని దిగువకు విడదాల చేస్తున్నారు,ప్రాజెక్టుకు ప్రస్తుతం ఇన్ ఫ్లో 146,854,క్యూసెక్కుల నీరు కొనసాగుతుండగా,ఔట్‌ఫ్లో 146,854, క్యూసెక్కుల నీరు,మొత్తం అదే విధిగా దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు గా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం పూర్తిస్థాయి 312.0450,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి ఎడమ కాలువలు నీటిని నిలుప వేశారు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33,454,క్యూసెక్కులు కొనసాగుతుంది ఎస్ఎల్‌బీసీ,ఎల్.ఎల్.బి.సి కాలువలు నీటి నిలిపివేశారు,ప్రాజెక్టుకు వస్తున్న పూర్తిస్థాయి నీటిని దిగువనున్న చత్రశాల టెల్ ప్యాంట్ కు విడుదల చేస్తున్నారు,గురువారం ఉదయం 20 గేట్ల ద్వారా నీటిని విడుదల చేసిన అధికారులు, మధ్యాహ్నానికి వరద నీరు స్వల్పంగా తగ్గడంతో,పూర్తిస్థాయిలో గేట్లను మూసివేశారు,మరలా తిరిగి సాయంత్రానికి వరద ఉధృతి పెరగడంతో,నాలుగు గేట్లు తెరిచారు ఆ తరువాత 10 గేట్లు తెరిచి పూర్తిస్థాయిలో 14 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు,కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు నేపథ్యంలో జలాశయానికి మరింత వరద ఉధృతి కొనసాగి అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 30: టేకులపల్లి మండలంలోని తంగిళ్ళ తండా గ్రామంలో గురువారం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి పత్తి పంటలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా సందర్శించి నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతు గాంధీకి చెందిన వరి పొలాన్ని సందర్శించి పంట పరిస్థితిని సమీక్షించారు. పొలంలో నీరు నిల్వ ఉండటం వల్ల పంట మరింత నష్టానికి గురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే నీటి నిల్వను తొలగించి, వరి కోతను త్వరితగతిన చేపట్టాలని రైతులకు సూచించారు. పంట నష్టాన్ని తగ్గించుకోవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి దెబ్బతినకుండా చూడటం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ పత్తి సాగు చేస్తున్న రైతులు పత్తి అనంతరం మునగ సాగు వైపు దృష్టి సారించాలని సూచించారు. మునగ సాగు చేయడం ద్వారా ఇప్పటికే జిల్లాలో చాలామంది రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని సూచించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు, ముఖ్యంగా బోరు సౌకర్యం ఉన్న వారు, సగం భూమిలో ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా దీర్ఘకాలికంగా అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ రైతులకు సమీకృత వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయం పట్ల సృజనాత్మక దృష్టితో ముందుకు సాగుతూ, పంటలతో పాటు కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, గేదెల పెంపకం, చేపల పెంపకం, కూరగాయల సాగు వంటి అనుబంధ జీవనోపాధులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం విస్తృతమవుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా వ్యవసాయం స్థిరంగా నిలవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి కూడా మెరుగుపడుతుందని ఆయన వివరించారు.

పంట రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడంతోపాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు జరుగుతుండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ప్రతి రైతు సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఏ డి ఏ లాల్ చంద్, వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ సంబంధిత శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిచారు

**హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు బైరిపాక జయకర్**

**మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వి.వి రత్నం**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 30: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కేంద్రంలో, వేములవాడ కోర్టు బార్ కౌన్సిల్ హాల్లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయ వ్యవస్థ మరియు రాజ్యాంగ విలువలను కాపాడాలని తీర్మానించారు. అలాగే, నవంబర్ 1వ తేదీన హైదరాబాదులో జరగనున్న దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని బార్ కౌన్సిల్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు బైరిపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వి.వి రత్నం మాట్లాడుతూ, సి.జె.ఐ. బిఆర్ గవాయి పైన జరిగిన దాడి అనేది న్యాయవ్యవస్థపై, రాజ్యాంగంపై జరిగిన దాడి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు గుడిసె సదానందం, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి పుట్టా రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ, ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, ఎలగందుల బిక్షపతి మాదిగ, బార్ కౌన్సిల్ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు సవరించిన సర్క్యూలర్‌ను జారిచేసిన సింగరేణి యాజమాన్యం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 30బీ పత్రిక ప్రకటనలో భాగంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని మాట్లాడుతూ సూచిక సం.సిఆర్‌పి/పిఈఆర్/ఐఆర్/డి/1252, తేదీ.23.10.202%-% ధీర్ఘకాలిక గైర్హాజరు) విధులకు గైరుహాజరు అవుతున్న ఉద్యోగులకు కంపెనీ ఉత్పత్తి, ఉథ్పాధకథను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం వారు భూగర్భ గని (అండర్ గ్రౌండ్) లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రతి నెల 16 మస్టర్లు తగ్గకుండా మరియు ఉపరితల గనులలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రతి నెల 20 మస్టర్లు తగ్గకుండా విధులకు హాజరు కావలసినదిగా సర్క్యూలర్ నందు తెలియజేశారని అన్నారు.

అలాగే ఇంతక పూర్వము కంపెనీ విధులకు గైరుహాజరు అవుతున్న ఉద్యోగులకు క్రమశిక్షణ చర్యలలో బాగంగా సంవత్సరకాలంలో (జనువరి నుండి డిసెంబర్ వరకు) 100 మస్టర్లు చేయని వారికి ఇచ్చు అభియోగపత్రము (ఛార్జ్ షీట్) లను ఇకమీదట 150 మస్టర్ల కన్నా తక్కువ మస్టర్లు చేసిన వారిని ధీర్ఘకాలిక గైర్హాజరు ఉద్యోగులుగా పరిగణించి క్రమశిక్షణ చర్యలలో బాగంగా అభియోగపత్రము ( చార్జీ సీట్) జారీచేసి కంపెనీ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇట్టి విధులకు గైరుహాజరు అవుతున్న ఉద్యోగులకు కంపెనీ ఉత్పత్తి, ఉత్పాధకతను విఘాతం కలిగించేవారిగా పరిగణించి యాజమాన్యం వారు చాలా కఠినతరమైన చర్యలను తీసుకొనుటకు సంసిద్ధమైనదని, ఉద్యోగులందరు గమనించి విధులకు సక్రమంగా హాజరవుతూ, కంపనీ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ కంపెనీ పూరోబివృద్ధికి తోడ్పడాలి అలాగే విధులకు దీర్ఘకాలిక గైర్హాజరు చేస్తున్న ఉద్యోగులను యాజమాన్యం వారు తీసుకున్న నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని సక్రమంగా విధులకు హాజరవుతూ వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను కూడా మెరుగుపరుచు కోవాల్సిందిగా జిఎం ఎం. షాలేం రాజు ఉద్యోగులందరిని కోరారు.

## నీట మునిగిన శ్రీ నగర్ కాలనీ.. ఇళ్లలోకి నీళ్లు మున్సిపల్ కమిషనర్ తగు చర్యలు తీసుకోవాలి

**కొత్తచెరువు మత్తడి కాలువను సరి చేయాలి**
**బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్**

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వలన చెరువు మత్తడి కాలువ నీళ్లతో శ్రీనగర్ కాలనీ జలమయం!**




రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 30: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కురిసిన భారీ వర్షం కారణంగా సిరిసిల్ల పట్టణంలోని శ్రీనగర్ కాలనీ మొత్తం బురదమయమై, రహదారులు నీటమునిగి, అనేక ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు మూసుకుపోవడంతో రోడ్లపై కుంటలు ఏర్పడి, పౌరుల జీవన విధానం దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ స్పందిస్తూ అన్నారు. ప్రతిసారీ వర్షం కురిసినప్పుడల్లా ఇదే పరిస్థితి పునరావృతమవుతుంది. ఇది స్థానిక అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రభుత్వం వెంటనే స్పందించి, శ్రీనగర్ కాలనీతో పాటు పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో శాశ్వత కాలువ నిర్మాణాలు చేపట్టాలి. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షించడం ప్రభుత్వ ధర్మం.” అని తీవ్రంగా పేర్కొన్నారు.

కొత్తచెరువు నుండి వస్తున్న వరద నీటికి యుద్ధ ప్రాతిపదికన శాశ్వత కాలువ నిర్మాణం త్వరగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల పన్నులతో నడుస్తున్న ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి. వర్షం ఆగిన తర్వాత కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరం. ప్రతి వర్షం తర్వాత ప్రజలు బాధలు అనుభవించటం అసహానం కలిగించే విషయం.” అని శ్రీకాంత్ గ వ్యాఖ్యానించారు. అలాగే ఆయన హెచ్చరిస్తూ, ప్రజల సమస్యలను పట్టించుకోని ఈ నిర్లక్ష్య ధోరణి కొనసాగితే, భారతీయ జనతా పార్టీ ప్రజలతో కలిసి ఆందోళనకు సిద్ధమవుతుంది.అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు సూరం వినయ్, దేవరాజు, రామారావు, నరసయ్య, కనకయ్య వెంకట్రావు శ్రీనగర్ కాలనీని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై చందుర్తి పోలీసుల ఉక్కుపాదం

**ఇసుక ట్రాక్టర్‌తో సహా ఇద్దరు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**

**ప్రకటన విడుదల చేసిన ఎస్ఐ జే.రమేష్**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 30 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను చందుర్తి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు చందుర్తి ఎస్సై జె. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం చందుర్తి మండలం ముడపల్లి గ్రామ శివారులో హెడ్ కానిస్టేబుల్ టి. రామస్వామి తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముడపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పల్లెపు శ్రీకాంత్, ట్రాక్టర్ యజమాని పల్లెపు వెంకటేష్ ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు గుర్తించారు. హెడ్ కానిస్టేబుల్ రామస్వామి మరియు సిబ్బంది వారిని పట్టుకొని, స్థానిక పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. అనంతరం ఇసుక ట్రాక్టర్‌తో పాటు డ్రైవర్, యజమానిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశారు. విచారణ పూర్తయిన తర్వాత నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై జె. రమేష్ తెలియజేశారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, అనుమతి లేకుండా ఎవరూ ఇసుకను తరలించవద్దని ఈ సందర్భంగా ఎస్సై రమేష్ హెచ్చరించారు..